జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 17, డిసెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



కడప పట్టణానికి చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు సీఎం చంద్రబాబు నాయుడుని సోమవారం సచివాలయంలో కలిశారు. ఎమ్మెల్యే మాధవీరెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో సీఎంను కార్పొరేటర్లు కలిశారు. కడప అభివృద్ధికి ప్రభుత్వ పరంగా సాయం అందించాలని సీఎంను కార్పొరేటర్లు కోరారు.

## జూన్ 2026 నాటికి భూసేకరణ పనులు



4 లో

# బీజేపీలో జనసేన విలీనం?

- సంక్రాంతి తర్వాత ముహుర్తం?
- పవన్‌కు కేంద్రమంత్రి పదవి?
- ఏపీ బీజేపీ పగ్గాలూ ఆయనకే?
- అందుకే అన్నయ్య నాగబాబుకు రాష్ట్రంలో మంత్రి పదవి తీసుకున్నారా?
- కాకినాడ ఎంపీగా పోటీ? లేదా రాజ్యసభ ఎంపీ?
- కాకినాడ నుంచి పోటీకే పవన్ సుముఖత?
- ఎంపి ఉదయ్ శ్రీనివాస్‌కు ముందే సంకేతాలిచ్చారా?
- సంచలనం సృష్టిస్తున్న బీజేపీ జాతీయ మాజీ నేత పివిఎస్ శర్మ ట్వీట్
- తొలుత పవన్‌ను మోదీ వద్దకు తీసుకువెళ్లింది శర్మనే
- ఢిల్లీ నేత శర్మ మన తెలుగువాడే
- సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారిన జనసేన విలీనం టాపిక్






(మార్తి సుబ్రహ్మణ్యం)

జనసేన దళపతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు సిద్ధమవుతున్నారా? ఆయన రాష్ట్రం నుంచి కేంద్రమంత్రిగా వెళ్లనున్నారా? ఇక ఏపీ బీజేపీ పగ్గాలూ ఆయనకేనా? ఆ మేరకు హోంమంత్రి అమిత్‌షాతో ఒప్పందం జరిగిందా? దీనికి సంక్రాంతి తర్వాత ముహూర్తం నిర్ణయించారా?.. పవన్ కల్యాణ్‌ను తొట్ట తొలుత మోదీ వద్దకు తీసుకువెళ్లి భేటీ వేయించిన, తెలుగువాడైన బీజేపీ మాజీ జాతీయ నేత పివిఎస్ శర్మ తాజాగా చేసిన ట్వీట్ చూస్తే ఇది నిజమనిపించకమానదు.

ఢిల్లీలో కొన్నేళ్ల నుంచి ఉంటున్న పివిఎస్ శర్మ మన తెలుగువాడే. ఆయన బీజేపీలో సుదీర్ఘకాలం పనిచేశారు. మోదీ, అమిత్‌షా, రాంమాధవ్ వంటి అగ్రనేతలతో సత్సంబంధాలున్న నేత. ఒకప్పుడు ఢిల్లీలో ఒక వెలుగువెలిగిన నలుగురైదుగురు తెలుగువారిలో పివిఎస్ శర్మ ఒకరు. పవన్ కల్యాణ్ రాజకీయ అరంగేట్రం సందర్భంలో ఆయనను ప్రధాని మోదీ వద్దకు తీసుకువెళ్లింది ఈ శర్మనే కావడం ప్రస్తావనార్హం. ఆయన చాలాకాలం క్రితమే బీజేపీకి రాజీనామా చేశారు.

అప్పట్లో పవన్‌తోపాటు రాఘవయ్య, సోము వీర్రాజు, ఏఎం రత్నంను కూడా తనతో వెంటబెట్టుకుని వెళ్లింది కూడా ఇదే శర్మ కావడం విశేషం. అలాంటి శర్మ చేసిన ట్వీట్‌ను పక్కనపెట్టలేమన్నది రాజకీయ విశ్లేషకుల వ్యాఖ్య. బీజేపీలో జనసేన విలీనం కానున్నట్లు, ఢిల్లీ రాజకీయాల్లో తలపండిన శర్మ చేసిన ఆ ట్వీట్ ఇప్పుడు సోషల్‌మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. పైగా మంచి రోజుల దృష్ట్యా సంక్రాంతి తర్వాత ముహూర్తంగా నిర్ణయించారని శర్మ జోస్యం చెప్పినందున, ఇప్పుడు సోషల్‌మీడియాలో దానిపై సహజంగా ఉత్కంఠకు తెరలేచింది.





PVS Sarma - పి వి ఎస్ శర్మ - પી વી એસ શર્મા
@pvssarma

BJP & JanaSena merger is expected soon after Sankranti. As per BJP sources, announcement of merger to be made during festival.

CM-in-waiting & Dy CM aren't on same page on many issues, that is causing rift. He is likely to be AP BJP chief & a minister in Delhi as his brother will fill the gap.🙏

18:19 · 12 Dec 24 · 71K Views

92 Reposts 37 Quotes 433 Likes 51 Bookmarks

ఇది నిజమా...??

శర్మ జోస్యం ప్రకారం.. సంక్రాంతి తర్వాత ఎప్పుడైనా జనసేన బీజేపీలో విలీనం కానుంది. పవన్ కల్యాణ్‌కు కేంద్రమంత్రి పదవి కూడా ఇచ్చేందుకు, హోంమంత్రి అమిత్‌షా అంగీకరించారట. నిజానికి ఇది శర్మ చెప్పక పోయినా, చాలాకాలం నుంచి జనసేన వర్గాల్లో వినిపిస్తున్న చర్చనే. ఎన్నికలకు ముందు కాకినాడ జనసేన ఎంపి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్‌కు టికెట్ ఇచ్చే సందర్భంలోనే.. తాను ఎప్పుడైనా కాకినాడ ఎంపీగా పోటీ చేస్తానని, పవన్ స్పష్టం చేశారన్న చర్చ జనసేన వర్గాల్లో వినిపించిన విషయం తెలిసింది. ఇప్పుడు బీజేపీ మాజీ జాతీయ నేత శర్మ చేసిన ట్వీట్ పరిశీలిస్తే, జనసేనలో జరుగుతున్న చర్చ నిజమేన నిపించక తప్పదు. అయితే పవన్ రాజ్యసభకు వెళతారా? లేక కాకినాడ నుంచే పోటీ చేస్తారా అన్నది చూడాలి. ఇప్పట్లో రాజ్యసభ ఎన్నికలు లేనందున, కాకినాడ ఎంపీగానే పోటీ చేస్తారని భావించక తప్పదు.

కాగా పవన్‌కు కేంద్రమంత్రిగా అవకాశం ఇవ్వనున్న బీజేపీ నాయకత్వం.. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పగ్గాలు కూడా ఆయనకే ఇవ్వాలని నిర్ణయించిందట. పవన్‌తో ఏపీలో కమలాన్ని కదం తొక్కించాలన్నదే కమలదళాల వ్యూహం. బహుశా ఈ కారణంతోనే పవన్ కల్యాణ్ తన సోదరుడు నాగబాబును, మంత్రివర్గంలోకి సిఫార్సు చేసి ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

నిజానికి రాజ్యసభ సీటును పవన్ తన మిత్రుడైన లింగమనేని రమేష్‌కు సిఫార్సు చేశారని, అప్పటికే కాపు సామాజికవర్గానికే చెందిన సాన సతీష్‌కు మాట ఇచ్చినందున.. నాగబాబుకు మంత్రి పదవి అంశం తెరపైకి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఆవిధంగా అన్నయ్యను రాష్ట్రమంత్రివర్గంలో ఉంచి, పవన్ కేంద్రంలోకి వెళతారన్న మాట!



# పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు

- పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రజల జీవనాడి
- 2025, ఏప్రిల్ నాటికి 16, 400 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలనీ లక్ష్యం
- పోలవరం ప్రాజెక్ట్‌ను 2026, అక్టోబర్ నాటికి పూర్తిచేసేందుకు దశలవారీ లక్ష్యాల కార్యాచరణ విడుదల
- ఆర్ అండ్ ఆర్ 2026 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక సిద్ధం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ఏలూరు/ పోలవరం, మహానాడు: పోలవరం ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారు లతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లా డుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ తో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు.

డయాఫ్రమ్ వాల్, ఈసిఆర్ఎఫ్ మిగతా.. 2లో

# గౌడ సభలో గత్తర.. సారీతో సరి!

- గౌతులచ్చన్న విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి జోగి రమేష్
- సభలో వైఎస్‌ను కీర్తించిన జోగి రమేష్
- పార్థసారధి, గౌతు శిరీషపై రోజంతా మాటల దాడి చేసిన టీడీపీ సోషల్‌మీడియా సైన్యం
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు గుడివాడ నాని, వంశీ, రోజాని కూడా పిలవండని వ్యంగ్యాస్త్రాలు
- మీరూ మీరూ ఒకటే.. మేమే పిచ్చోళ్లమంటూ ఆగ్రహం
- జోగి ఉన్న సభకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎలా హాజరవుతారంటూ ప్రశ్నల వర్షం
- దానితో క్షమాపణ చెప్పిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష
- జోగి రాక తమకు తెలియదని వివరణ
- తన చిత్తశుద్ధిని శంకించవద్దన్న శిరీష
- సొంత పార్టీ సోషల్‌మీడియా సైన్యం విమర్శలపై మనస్తాపం
- సాయంత్రానికి టీ కప్పులో తుపానులా చల్లారిన వైనం
- పదునెక్కుతున్న టీడీపీ సోషల్‌మీడియా సైన్యం

7లో



# సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

అమరావతి, మహానాడు: ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించారు. పవన్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో.. ఏ శాఖను కేటాయించాలన్న దానిపై చర్చించినట్టు తెలుస్తోంది.

నాగబాబు ప్రమాణస్వీకార తేదీపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. నామినేటెడ్ పదవుల తుది జాబితా, ఇతర అంశాలపైనా చర్చించినట్టు సమాచారం. ప్రమాణస్వీకారం తర్వాత నాగబాబును ఎమ్మెల్సీగా ఎన్నుకొనే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన సాగునీటి



సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలని ఇరువురు నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.



విశాఖ వేదికగా యథేచ్ఛగా రేషన్ బియ్యం రవాణా

4లో



బడా కాంట్రాక్టర్లకేనా బిల్లుల చెల్లింపు?

3లో



రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు

3లో



సావు నోట్లో తల పెట్టింది నేను

3లో

# పవన్ కోసం మూడురోజుల నుంచి రైతు ఎదురుచూపు

- ఎడ్లబండిపై హిందూపురం నుంచి మంగళగిరికి 760 కిలోమీటర్ల ప్రయాణం
- దారి మధ్యలో అన్ని జిల్లాలో తిరిగి రైతు సమస్యలపై వాకబు
- వాటిని పవన్‌కు వివరించేందుకు తాడేపల్లి వచ్చిన రైతు నవీన్
- మూడురోజుల నుంచి పవన్ కోసం ఎదురుచూపు

విజయవాడ,మహానాడు: అభిమానం ఏదైనా చేయిస్తుంది. తాను అభిమానించే వ్యక్తి కోసం ఎంతదూరమయినా వెళ్లేలా చేస్తుంది. మిగతా.. 2లో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 17, డిసెంబర్ 2024


# పవన్ కోసం మూడురోజుల నుంచి రైతు ఎదురుచూపు

(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పుడు హిందూ పురం నియోజకవర్గానికి చెందిన నవీన్ అనే ఓ యువ రైతు 760 కిలోమీటర్లు ఎడ్లబండిపై చేసిన యాత్ర కూడా అలాంటిదే. నవీన్ ఏం చేశారో మీరే చూడండి.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసేందుకు నవీన్ అనే యువ రైతు 760 కిలోమీటర్లు ఎడ్లబండిపై ప్రయాణం చేసి, మంగళగిరి చేరుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది.

నవీన్ హిందూపురం నుంచి ఎడ్లబండిపై 28 రోజుల పాటు ప్రయాణించి ఇటీవల మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి చేరుకున్నాడు.

రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను డిప్యూటీ సీఎం పవన్‌కు చెప్పాలని ఆ రైతు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మీదుగా వందలాది కిలోమీటర్లు ఎడ్లబండిపై ప్రయాణించాడు. ఆయా ప్రాంతాల్లోని రైతులతో మాట్లాడుతూ, వారి సమస్యలు కూడా తెలుసుకున్నాడు. గత మూడు రోజులుగా తాను పవన్ కోసం ఎదురుచూస్తున్నట్టు చెప్పాడు. రైతుల కష్టాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు అనుమతించాలని ఆ రైతు అభ్యర్థించాడు.

# పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ళు



(మొదటిపేజీ తరువాయి..)

నిర్మాణ పనులను సమాం తరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బ తిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు.

ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు.

ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు.

గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసిల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. , అందించవచ్చన్నారు.



నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు.

అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు.

2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా



లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, , గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్ కి రు.350 కోట్లు అవుతుందన్నారు.

దీని వలన 2400 కోట్లుఅదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు.

మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్య నారాయణ, బడేటి రాధాక్రిష్నయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు అనిరుధ్ ఎంపిక

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు ఎల్ అనిరుధ్ ఎంపికయ్యారు.

హైదరాబాద్ స్విమ్మింగ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ గిరిధర్ రావు, స్ట్రోక్స్ స్విమ్ స్కూల్, యాజమాని భరత్ కుమర చెరుకూరి, ఇంచార్జ్ ప్రసాద్, హెడ్ కోచ్ సయెద్ ముఖ్తార్ అహ్మద్ , శ్రీధర్ , యిలయ్య , అభినందనలు తెలిపారు.

ఎల్ . అనిరుధ్ స్ట్రోక్స్ స్విమ్ స్కూల్ లో వాటర్ పోలో శిక్షణ పొందారు. కోచ్ లు సయెద్ ముక్తార్ అహ్మద్, శ్రీధర్ తమకు చాలా సంతోషం గా ఉందన్నారు. స్విమ్మింగ్, వాటర్ పోలో, డైవింగ్‌ల జాబితాను ప్రకటించిన తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్. 9వ తెలంగాణాలో నిర్వహించిన ఎంపిక ట్రయల్స్ నుండి ఎంపికైన క్రీడాకారులు వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ – 2024 డిసెంబర్ లో జరిగింది. సింగరేణి స్విమ్మింగ్ పూల్ వద్ద, భూపాలపల్లి, వరంగల్. ఎంపికైన స్విమ్మర్లు తెలంగాణ స్టేట్ కు ప్రాతినిధ్యం వహించనున్నారు.

తదుపరి పోటీలు 35వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్– 2024లో రాష్ట్రం మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్, గాంధీనగర్ విజయవాడ , ఆంధ్రప్రదేశ్ లో 27 డిసెంబర్ 2024 నుండి 29 డిసెంబర్ 2024 వరకు నిర్వహించాల్సి ఉంది.

# పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబే శాపం

- ఆయన అవగాహనలేని వల్లే పనుల్లో జాప్యం
- వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు



**గుంటూరు,మహానాడు:** కూటమి ప్రభుత్వంలో సీఎంగా రెండోసారి పోలవరం ప్రాజెక్ట్ సందర్శించిన చంద్రబాబు, ఆ పనులపై పచ్చి అబద్దాలు చెప్పారని వైయస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు వెల్లడించారు. ప్రాజెక్టు స్పిల్‌వే గేట్లు తమ ప్రభుత్వం అమర్చిందని, తమ హయాంలోనే ప్రాజెక్టులో 72శాతం పనులు పూర్తయ్యాయని చంద్రబాబు చెప్పుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన అన్నారు.

. ప్రాజెక్టు సందర్శన తర్వాత, ఆయన మీడియా ముందు అసత్యాలతో కూడిన ప్రకటనలు చేశారు. 2014–19 మధ్య పోలవరం ప్రాజెక్ట్ కోసం రాత్రింబవళ్ళు పని చేశానని చెప్పుకున్నారు. నిజానికి ఆ ప్రాజెక్టును తామే కడతామని కేంద్రం ప్రకటించినా, కమిషన్లకు కక్కుర్తి పడిన చంద్రబాబు ఆ బాధ్యత తీసుకున్నారు. అది ఒక తప్పిదం కాగా, 2013–14 రేట్లకే ప్రాజెక్టు పూర్తి చేస్తామంటూ 2016లో అంగీకరించడం మరో తప్పిదం.

ఇక ప్రాజెక్టు పనుల్లో చంద్రబాబు డ్రామాలు సరేసరి. ప్రతి సోమవారం పోలవరం అంటూ నానా హంగామా. స్పిల్ వే నిర్మాణం కొద్దిగా పైకి రాగానే దాన్ని పూర్తి చేయకుండానే దానిపై ఒక పెద్ద రేకును పెట్టి ఇదిగో గేటు పెట్టాం. పనులు పూర్తి చేసేశాం అంటూ భజన.

. చంద్రబాబు నిర్వాకం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. అయినా జగన్ ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను మార్చేయడం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు అబద్దాలు చెబుతున్నాడు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తరువాత అమెరికా, కెనడా నుంచి నలుగురు ఇరిగేషన్ నిపుణులు పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు 2014%-%19 మధ్య జరిగిన తప్పిదల వల్లే పోలవరంకు నష్టం జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మించే ముందు గోదావరిలో ప్రవాహాన్ని మళ్ళించి, రెండు కాఫర్ డ్యాంలను నిర్మించాల్సి ఉంది. కానీ చంద్రబాబు ఆనాడు కాఫర్ డ్యాంలను నిర్మించకుండానే హడావుడిగా డయాఫ్రం వాల్ నిర్మించడం వల్ల, గోదావరి వరదకు అది దెబ్బతిన్నది అనేది వాస్తవం. నిపుణులు సైతం దాన్నే ధృవీకరించారు. మళ్ళీ ఈరోజు కాఫర్ డ్యాంలు నిర్మిస్తున్నారు. ఇంకా డయాఫ్రం వాల్ నిర్మాణం అంటున్నారు. చంద్రబాబు అవినీతి, అసమర్థత వల్ల రెండోసారి రూ.900 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మించాల్సి వస్తోంది.

గోదావరి ప్రవాహంను మళ్ళించకుండా డయాఫ్రం వాల్ నిర్మిస్తారా? నలభై ఏళ్ళ సీనియర్ అనిచెప్పుకునే చంద్రబాబు అసమర్థత కాకపోతే గోదావరి నదిని మళ్ళించకుండా ఎవరైనా డయాఫ్రం వాల్ నిర్మిస్తారా?

గతంలో ఇలా అడ్వాన్స్‌గా కేంద్రం నుంచి ఎప్పుడూ నిధులు రాలేదు. నాడు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పోలవరం కోసం రాష్ట్ర నిధులు వ్యయం చేస్తే, ఆ తర్వాత కేంద్రం ఆ మొత్తం రీయింబర్స్ చేసేది. ప్రాజెక్టు పనులకు సంబంధించిన బిల్లులు కేంద్రానికి పంపితే, వాటిని పరిశీలించి నిధులు విడుదల చేసే వారు. దాన్ని వక్రీకరిస్తూ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతున్నారు. పోలవరం నిధులను మా ప్రభుత్వం డైవర్ట్ చేసిందని విమర్శిస్తున్నారు. ప్రాజెక్టు పనులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చును కేంద్రం విడుదల (రీయింబర్స్) చేసేది. వరల్డ్ రికార్డ్ అంటూ స్పిల్ వే ముందు కాంక్రీట్ వేసి, హడావుడిగా బిల్లులు తీసుకుని, రామోజీరావు బంధువు కంపెనీ నవయుగతో షేర్ కలుపుకున్నారు.

నిర్వాసితుల పునరావాస భారం తప్పించుకునేందుకే పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారు. అలా పోలవరంను బ్యారేజీగా మార్చేలా చంద్రబాబు పని చేస్తున్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేసే కుట్రలో సీఎం చంద్రబాబు భాగస్వామిగా మారారు. రెండో దశలో నిర్మించాల్సిన 45.72 మీటర్ల ఎత్తుకు కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.12,150 కోట్లు మంజూరు చేసిన సందర్భంలో కేంద్రంతో చంద్రబాబు ఏం మాట్లాడాడో తెలియదు. మొదటి దశ నిధులు విడుదల కాగానే ఎత్తు మొదటి దశకే పరిమితం చేస్తున్నారు.

నిర్వాసితుల పునరావాసానికి ఇవ్వాల్సిన రూ.30 వేల కోట్లు ఇవ్వకుండా తప్పించుకునేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నా లకు చంద్రబాబు సహకరిస్తున్నా రు. తద్వారా భవిష్యత్తులో పోలవరం ఒక బ్యారేజీగానే మిగిలి పోవాల్సిన పరిస్థితి తీసుకువస్తున్నారని అంబటి రాంబాబు ఆక్షేపించారు.

# మూడేళ్లలో ప్రజా రాజధాని!

- 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో రూ.24,276 కోట్లకు ఆమోదం
- మొత్తంగా రాజధాని నిర్మాణ పనులకు రూ.45,249.24 కోట్లకు ఆమోదం
- రాజధానిపై సాంకేతిక, న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్తున్నాం
- రాజధాని రైతుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

**అమరావతి, మహానాడు:** సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన సీఆర్డీఏ 43వ అథారిటీ సమావేశంలో అమరావతి రాజ ధానికి సంబంధించి ట్రంక్ రోడ్లు, లేఅవుట్‌లు, ఐకానిక్ భవనాల నిర్మాణాలకు రూ.24,276 కోట్లకు ఆమోదం లభించిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడిం చారు. ఈ మేరకు రాష్ట్ర సచి వాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు జరిగిన గత 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశాల్లో మొత్తంగా రూ.45,249.24 కోట్లకు ఆమోదం లభించిందన్నారు. అసెంబ్లీని 103 ఎకరాల్లో, 250 మీటర్ల ఎత్తులో 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు లేని మిగతా రోజుల్లో ప్రజలు అసెంబ్లీ భవనంపైనుంచి రాజధానిని తిలకించే సౌకర్యం కల్పిస్తామన్నారు.

హైకోర్టు భవనాన్ని 20.32 లక్షల చదరపు అడుగులు, 42 ఎకరాల్లో 55 మీటర్ల ఎత్తున ఎనిమిది అంతస్తుల్లో రూ.1048 కోట్లతో నిర్మించనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా జీఏడీ(పరిపాలన) భవనాన్ని 17.03 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 47 అంతస్తులతో నిర్మించనున్నట్టు చెప్పారు. దీంతోపాటు మొత్తం అయిదు టవర్లతో కూడిన వివిధ భవనాలు 68.88 లక్షల చదరపు అడుగులలో రూ.4,688 కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. ఎల్పీఎస్ మౌలిక సదుపాయాల్లో భాగంగా నాలుగు ప్రధాన రహదారులు, ఇతర సౌకర్యాలకు సంబంధించి 579.5 కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధికి రూ.9,699 కోట్లు, ట్రంకు రోడ్లకు సంబంధించి రూ.7,794 కోట్లకు, ఎస్టీపీ పనులకు సంబంధించి రూ.318 కోట్లు మొత్తం కలిపి రూ.24,276 కోట్లకు ఈ 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు.

వచ్చే సోమవారం నాటికి టెండర్లను పిలిచే కార్యక్రమం ప్రారంభిస్తామని, ఈ నెలాఖరులోగా వీలైనంత మేరకు టెండర్లు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే జనవరిలో నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రపంచంలో మొదటి అయిదు ఉత్తమ నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు.

గత ప్రభుత్వ నేతలు ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేపట్టారని వాళ్లంతా ఒకసారి ఎస్వోఆర్ పరిశీలన చేయాలన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో అమరావతిలో విధ్వంసం ఏర్పడిందని, ప్రస్తుతం నిర్మాణ పనుల రేట్లు భారీగా పెరిగిపోయాయన్నారు. టవర్స్ 41 శాతం, హైకోర్టుకు 28 శాతం రేట్లు పెరిగాయయన్నారు. ల్యాండ్ పూలింగ్ చేపట్టిన 29 గ్రామాల్లో అన్ని రకాల చర్యలు చేపడతామని, రాజధాని రైతులకు అన్ని రకాల న్యాయం చేస్తామన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షత సీఆర్డీయే అథారిటీ సమావేశం. హాజరైన మంత్రి నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఉన్నతాధికారులు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్





మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడేపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



3

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, డిసెంబర్ 2024

# సావు నోట్లో తల పెట్టింది నేను

- 30 మంది ఎమ్మెల్యేలు ఉన్న కేసీఆర్ ఎందుకు వస్తలేడు?
- కేసీఆర్ లాగా దొంగ దీక్ష చేయలేదు
- కేటీఆర్, హరీష్ గురుంచి మాట్లాడొద్దని సీఎంకి సూచించా
- పబ్లిక్‌లో వీళ్ళు ఇద్దరు జోకర్లు
- పాలమూరు నుంచి శ్రీహరి కి కచ్చితంగా మంత్రి పదవి వస్తుంది
- అసెంబ్లీ లాబీల్లో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిట్ చాట్



హైదరాబాద్,మహానాడు:

మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్ కు లేదు. అందుకే అసెంబ్లీ వస్తలేడు. ఐదుగురు ఉన్నప్పుడు భట్టి విక్రమార్క వచ్చారు. 30 మంది ఎమ్మెల్యేలు ఉన్న కేసీఆర్ ఎందుకు వస్తలేడు? కొడుకు, అల్లుడు, బిడ్డలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో హుందాతనం అవసరం. కేటీఆర్, హరీష్ రావుకు అవి లేవు.

డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయి. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందని అంటున్నారు. మా సీఎం, మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము. ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజాన్ చౌదరి పార్లమెంట్ కి వెళ్లారు. బడ్జెట్ సమావేశాల వరకు కౌన్సిల్, అసెంబ్లీ కి రెడీ. కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణ ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరు. ఈ విషయం పార్టీ అధిష్టానం, సీఎందే నిర్ణయం. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి వస్తుంది. ఇది చెప్పగలను. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారు. నామీద ఎంపీగా గెలిచేందుకు కోట్లు ఖర్చు పెట్టారు బురా నర్సయ్య. అయినా నేనే గెలిచిన.

ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చిన గడ్కరీ నిన్న సీఎంకు చెబుతున్నారు వెంకన్న నాకు చోటా బాయ్ అని. బీఆర్ఎస్ వాళ్ళు 10 ఏళ్ల లో ఎన్ని రోజులు అసెంబ్లీ పెట్టారు? మేము ఎన్ని రోజులు అనేది అసెంబ్లీ రికార్డ్ లో ఉంటుంది కదా. ఎన్ని రోజులు అనేది కాదు ఎన్ని గంటలు జరిగింది ఎన్ని చర్చలు జరిగాయి అనేది ముఖ్యం. వాళ్ళ కు ఎవరు భయపడతార?.. ప్రతిపక్ష నేత లేడు.

ఉద్యమం లో ఆయనకి అగ్గిపెట్టే దొరక లేదట. ఊర్లో బీడీ , సిగరెట్ , సుట్ట తాగే వాళ్ళు ఉంటారు. ఎవడ్ని అడిగిన అగ్గిపెట్టే ఇస్తారు. కేసీఆర్ అసెంబ్లీ కి వచ్చి ప్రతిపక్ష నేత పాత్ర పోషించాలి. మంత్రిగా ఏ ప్రశ్నకైనా నేను జవాబిస్తా. ప్రజల్లో పరపతిలేని కేటీఆర్, హరీష్ గురుంచి మాట్లాడొద్దని సీఎంకి సూచించా.. అందుకే పాలమూరు, నల్గొండలో మాట్లాడలేదు. పబ్లిక్‌లో వీళ్ళు ఇద్దరు జోకర్లుగా మారారు. తెలంగాణ ఉద్యమంలో దీక్ష చేసి 17 కిలోలు బరువు తగ్గిన. సావు నోట్లో తల పెట్టింది నేను. కేసీఆర్ లాగా దొంగ దీక్ష చేయలేదు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులో బిఆరెస్ ఎమ్మెల్యేలు చెప్పిన లెక్కలు తప్పు.

# బడా కాంట్రాక్టర్లకేనా బిల్లుల చెల్లింపు?

- నవంబర్ ఒక్క నెలలోనే బడా బడా కాంట్రాక్టర్లకు 1200 కోట్లు విడుదల
- సర్పంచుల పెండింగ్ బిల్లులెప్పుడు ఇస్తారు?
- 690 కోట్ల బిల్లులు ఇవ్వని రేవంత్ సర్కారు
- ఏడాది కాలంలో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదు
- సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు 9 నెలల జీతాలు పెండింగ్‌లో
- సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్,మహానాడు:

690 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి సీతక్క చెప్పారు. ఈరోజు రాష్ట్రంలో బడాబడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ సర్పంచులకు బిల్లులు చెల్లించడం లేదు. ఏడాది కాలం నుండి 690 కోట్లు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ఈ ప్రభుత్వం గోస గుచ్చుకుంటున్నది.

గవర్నర్‌ను కలిసి మొర పెట్టుకున్నారు, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారు. ఎక్కడిక్కడ వారిని అరెస్టులు చేశారు. కెసిఆర్ పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేశారు.పల్లె ప్రగతికి ప్రతి నెల 275 కోట్లు, పట్టణ ప్రగతి కోసం 150 కోట్లు ఇచ్చాము.

కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వ చెబుతున్న లెక్కలు. దేశవ్యాప్తంగా ఉత్తమ గ్రామపంచాయతీలు ప్రకటిస్తే 20 కిగాను 19 తెలంగాణ గ్రామాలకు వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కెసిఆర్, బి ఆర్ ఎస్. ఈ ప్రభుత్వం వచ్చాక SFC నిధులు విడుదల కావడం లేదు, 15 ఫైనాన్స్ కమిషన్ బిల్లులు డైవర్ట్ చేశారు.

జిపి ఫండ్ కూడా ఖర్చు పెట్టుకోకుండా చేశారు. సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. అప్పులు చేసి, బంగారం కుదువపెట్టి గ్రామ పంచాయతీ పనులు చేశారు. నవంబర్ ఒక్క నెలలోనే బడా బడా కాంట్రాక్టర్లకు 1200 కోట్లు విడుదల చేశారు. చిన్న పనులు చేసిన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లకు బిల్లులు విడుదల చేయకుండా పగ బట్టారు, కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయక పోవడం వల్ల రోగాలు పెరిగాయి.

తెలంగాణకు పోతే చికెన్ గున్యా ఉంది, వెళ్ళకండి జాగ్రత్త అని అమెరికా హెచ్చరించిన దుస్థితి. ఇది దేశానికి, తెలంగాణకు అవమానం. సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లకు 9 నెలలు అయినా జీతాలు పెండింగ్ లో ఉన్నాయి. చేసిన పనులకు బిల్లులు ఇవ్వరు, జీతాలు ఇవ్వరు.. అప్పులు కట్టలేక వారు చాలా బాధల్లో ఉన్నారు. ఇప్పటికైనా బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన తేదీ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

# రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు

- సంక్రాంతి తరువాత కొత్త తెల్ల రేషన్ కార్డుల ప్రక్రియ
- ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు
- కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో కులగణన సర్వేను ఆధారం చేసుకుంటాం
- కొత్త తెల్ల రేషన్ కార్డులతో ప్రభుత్వం అదనపు భారం 956 కోట్లు
- దొడ్డు బియ్యం దారి తప్పుతున్న మాట వాస్తవమే
- తెల్ల రేషన్ కార్డుదారులందరకు సన్నబియ్యం
- శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

సంక్రాంతి తరువాత కొత్త తెల్లరేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియను మొదలు పెట్టబోతునట్లు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

సోమవారం ఉదయం రాష్ట్ర శాసనమండలిలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆచార్య కోదండరెడ్డి, మీర్జా రియాజుల్ హసన్ ఏఫెండిలతో పాటు జీవన్ రెడ్డి, సత్యవతి రాథోడ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానమిస్తూ ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండ వచ్చని సూచన ప్రాయంగా సభకు వివరించారు.తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన చెప్పారు.

కొత్త రేషన్ కార్డుల మంజూరికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా 956 కోట్ల భారం పడుతుందన్నారు.ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు జారీ చెయ్యబోతున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు గాను మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తనను చైర్మన్‌గా సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సభ్యులుగా ఉన్న ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై సిఫారసులను క్యాబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు ఆయన తెలిపారు తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టు కు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోకసభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు రాష్ట్ర క్యాబినెట్ ముందుంచినట్లు ఆయన తెలిపారు

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామన్నారు.

అంతే గాకుండా కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండా లలో కుడా కొత్త చౌక ధరల దుకాణాల ఏర్పాటు ఉంటుందన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో దారి మళ్లు తున్న వాస్తవాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు

అందుకనే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ ఆలోచన ఇప్పటి వరకైతే లేదని, ఏదన్నా ఉంటే క్యాబినెట్ ముందు పెట్టి సమిష్టిగా నిర్ణయం తీసుకుంటామన్నారు

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణా ప్రాంతంలో 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు.మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. అయితే తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు, తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లడంతో 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఆయన తెలిపారు.

అదేవిధంగా తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రం సిరీస్ కు కొత్త ఆహార భద్రత కార్డులు అనుసంధానం చేశామన్నారు. అదనంగా 2016 నుండి 2023 వరకు కొత్తగా 20 లక్షల 69 వేల మంది లబ్ధిదారులకు 6,47,479 ఆహార భద్రతా కార్డులు మంజూరు చేశారన్నారు.

అదే 2016 నుండి 2023 వరకు 19 లక్షల మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించి 5,98,000 ఆహార భద్రత కార్డులు తొలగించారన్నారు.

అంటే తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక గడిచిన పదేళ్ళ వ్యవధిలో అంటే 2014 నుండి 2023 వరకు 86 వేల మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన తెల్ల రేషన్ కార్డుల జారీ చేసింది 49 వేలు మాత్రమే నన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 89.95 లక్షల తెల్ల రేషన్ కార్డులతో 2.81 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

జాతీయ ఆహారభద్రత కింద కేంద్రప్రభుత్వం 54 లక్షల కార్డులు అందించగా కోటి 91 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 35 లక్షల ఆహార భద్రతా కార్డులతో 89 లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారని ఆయన సభకు వివరించారు.

# విజన్ అంటే తెలియని ప్రిజనరీ జగన్

- జగన్ రెడ్డికి విజన్ అంటే ఏంటో తెలియదని ఫైర్
- సంపదను సృష్టించం జగన్ రెడ్డి రాదు..
- నాడు విజన్ - 2020 ఫలితమే నేడు సైబరాబాద్
- నేడు 34 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది
- జగన్ రెడ్డికి ఇవేమీ తెలియదు..
- తోక పత్రికతో ప్రజలను మోసం చేసేందుకు తప్పుడు రాతలు
- ప్రజలు ఆ రాతలను తిప్పి కొట్టాలి
- సంపద సృష్టి అనేది చంద్రబాబు ట్రేడ్ మార్క్
- విజన్ అనేది చంద్రబాబు పేటెంట్, యకనామిక్ ప్లానింగ్ అనేది చంద్రబాబు నైపుణ్యం
- సాక్షి కథనాలపై మండిపడ్డ నీలాయపాలెం విజయ్ కుమార్



అమరావతి, మహానాడు: విజన్ డాక్యుమెంట్ – 2047 ను డొల్ల డాక్యుమెంట్ గా రాయడంపై బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ మండిపడ్డారు. విజన్ అంటే తెలియని జగన్ రెడ్డి విజన్ డాక్యుమెంట్‌పై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. విజన్ అనేది చంద్రబాబు పేటెంట్ అని.. యకనామిక్ ప్లానింగ్ అనేది చంద్రబాబు నైపుణ్యమని.. సంపద సృష్టి అనేది చంద్రబాబు ట్రేడ్ మార్క్ అని ఇవేమి జగన్ రెడ్డికి చేతకాదని. అందుకే తోక పేపర్ లో తప్పుడు రాతలతో ప్రజలను మోసం చేసేందుకు, మభ్య పెట్టేందుకు చూస్తున్నాడని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. నాడు చంద్రబాబు 1998 జనవరి 26న విజన్ డాక్యుమెంట్ విడుదల చేసి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు పరుగులు పెట్టించారు. మళ్లీ నేడు 2047 పేరుతో రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు విజన్ డాక్యుమెంట్ ను రిలీజ్ చేశారు. అనాడు విజన్ 2020 అంటే నవ్వారు. ఆ విజన్ ఫలితమే నేటి సైబరాబాద్. ఆ సైబరాబాదే ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజకవర్గాల్లో ఉన్న రైతు బిడ్డలు 34 లక్షల మందికి పైగా ఉద్యోగాలను కల్పించింది. కొన్నివందల కంపెనీలు వచ్చాయన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే..

నేడు తెలంగాణ మొత్తాన్ని సైబరాబాద్ పోసిస్తుందంటే అతిశయోక్తి కాదు. ఈ విజన్ 2020 వలనే స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ల వరకు రాష్ట్రంలో అయిదు వేల మెగావాట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి.. కేవలం తొమ్మిది ఏళ్లలోనే 10 వేల మెగావాట్లకు చేరింది. ఈ విజన్ 2020 తోనే చాలా సాగునీట్ల ప్రాజెక్ట్ లు కట్టాం. ఈ విజన్ 2020 వలనే లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం, సంపద సృష్టి జరిగింది. మహిళా సాధికారత అన్నది వచ్చింది. చంద్రబాబు సృష్టించిన విజన్ డాక్యుమెంట్ వలనే అప్పటి వరకు ఒక మామూలు రాష్ట్రంగా ఉన్న ఏపీ దేశంలోనే టాప్ అయిదు రాష్ట్రాల్లో ఒకటి చేరింది.

జగన్ రెడ్డికి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి పట్టదు. చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదని జగన్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంది. రాష్ట్ర విభజన తరువాత 2014 లో రాష్ట్ర ఆదాయం 29,857 కోట్లు మాత్రమే 2019 నాటికి రాష్ట్ర ఆదాయం 58 వేల కోట్లు పెరిగింది. ఇది నాడు వైసీపీ రిలీజ్ చేసిన వైట్ పేపర్ లోనే ఉంది. దాదాపు 98% వృద్ధిని మేం సాధించాం. 2019 నుండి 2024 మధ్య మీరు సాధించిన వృద్ధి రేటు కేవలం 63% మాత్రమే.

రాజధానిని శ్మశానంగా మార్చి వృద్ధిని పాతాళంలోకి నెట్టిన మీరు సిగ్గులేకుండా మళ్లీ సంపద సృష్టి గురించి మాట్లాడుతున్నారు. జగన్ మాదిరి ఢిల్లీకి వెళ్లి అప్పులు అడుక్కోవడం మా నేతలకు తెలియదు. 25 ఏళ్ళ తరువాత ఎలా ఉండాలో ఈరోజు ఆలోచించడమే మా విజన్... అది జగన్ కు అసలు అర్థం కాదు తెలియదు. సంపద సృష్టించామని చెబుతున్నారు. వైసీపీ నేతలు తెచ్చిన కంపెనీలు ఏమిటో.. ఏమి సంపద సృష్టించారో చెప్పండి దమ్ముంటే.? మేం కియా, హెచ్ సీఎల్, అశోక్ లైలాండ్ వంటి గొప్ప గొప్ప కంపెనీలను తీసుకు వచ్చి ఉద్యోగ కల్పనకు, సంపద సృష్టికి కృషి చేశాం. ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ నైనా పూర్తి చేసి సంపద సృష్టించారా? మేం పూర్తి చేసిన ఒక్క పట్టిసీమ వలనే దాదాపు రూ. 6 వేల కోట్ల సంపద సృష్టి జరిగింది.

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పెట్టుబడి వ్యయం ఏమైనా ఉందా ?.. పెట్టుబడులకోసమని అప్పులు తీసుకుని చేసింది ఏంటి? జగన్ రెడ్డి ఆర్బీఐ ద్వారా తీసుకున్న అప్పుల నుండి 2019 -20 లో పెట్టిన పెట్టుబడి 34%, 2020 -21లో 36%, 2021 -22 లో 32%, 2022 -23లో 14% మాత్రమే పెట్టుబడిగా పెట్టారు. 2023 -24లో 39% ఖర్చుపెట్టారు.. ఉదా: రూ.100 అప్పు తీసుకుంటే కేవలం 14 రూపాయాలు మాత్రమే పెట్టుబడిగా ఖర్చు పెట్టారు. ఇలా అయితే ఎక్కడ నుండి వస్తుంది వృద్ధి, సంపద? మేం అధికారంలోకి వచ్చిన 2014 -2015 లో 33%, 2015 - 2016 లో 66%, 2016 -2017 లో 51%, 2017 - 2018 లో 57%, 2018 -2019లో 57% శాతం తీసుకున్న అప్పుల్లో ఖర్చు పెట్టాం.

మేం తెచ్చిన డబ్బుల్లో 66% వృద్ధి, పెట్టుబడుల మీద ఖర్చుపెట్టాం. మొత్తం జీఎస్ డీపీలో ఏనాడు మా అప్పుల 29% మించి దాటలేదు. మీఐదేళ్ల పాలనలో జీఎస్ డీపీలో చేసిన అప్పు 35% ఉంది.

## ఏపీలో సాధారణ సెలవులు - 2025

జనవరి 13 (సోమవారం) – భోగి
జనవరి 14 (మంగళవారం) – సంక్రాంతి
జనవరి 15 (బుధవారం) – కనుమ
జనవరి 26 (ఆదివారం) – రిపబ్లిక్ డే
ఫిబ్రవరి 26 (బుధవారం) – మహా శివరాత్రి
మార్చి 14 (శుక్రవారం) – హెూలీ
మార్చి 30 (ఆదివారం) – ఉగాది
మార్చి 31 (సోమవారం) – రంజాన్
ఏప్రిల్ 5 (శనివారం) – జగ్జీవన్ రామ్ జయంతి
ఏప్రిల్ 6 (ఆదివారం) – శ్రీరామనవమి
ఏప్రిల్ 14 (సోమవారం) – అంబేద్కర్ జయంతి
ఏప్రిల్ 18 (శుక్రవారం) – గుడ్ ఫ్రైడే
జూన్ 7 (శనివారం) – ఈదుల్ అజా (బక్రీద్)
జూలై 6 (ఆదివారం) – మొహరం
ఆగస్ట్ 8 (శుక్రవారం) – వరలక్ష్మీవ్రతం
ఆగస్ట్ 15 (శుక్రవారం) – స్వాతంత్ర్య దినోత్సవం
ఆగస్ట్ 16 (శనివారం) – శ్రీ కృష్ణాష్టమి
ఆగస్ట్ 27 (బుధవారం) – వినాయక చవితి
సెప్టెంబర్ 5 (శుక్రవారం) – ఈద్ మిలాదున్ నబీ
సెప్టెంబర్ 30 (మంగళవారం) – దుర్గాష్టమి
అక్టోబర్ 2 –గాంధీ జయంతి/విజయ దశమి
అక్టోబర్ 20 (సోమవారం) – దీపావళి
డిసెంబర్ 25 (గురువారం) – క్రిస్మస్

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 17, డిసెంబర్ 2024


## సిడాప్ సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన పాలడుగు నారాయణ స్వామి



విజయవాడ,మహానాడు: ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యాపార అభివృద్ధి సంస్థ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఎపి –సీడాప్) ముఖ్య కార్యనిర్వహణ అధి కారిగా పాలడుగు నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరిం చారు. విజయవాడ పండిట్ నెహ్రు బస్ స్టేషన్ ప్రాంగ ణంలోని నందమూరి తారక రామారావు పరిపాలనా భవనం లోని సిడాప్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది.

2022 నవంబరు నుండి రాజ్ భవన్‌లో గవర్నర్ ఉప కార్యదర్శిగా నారాయణ స్వామి తనవంతు వ్యవహరిస్తున్నారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని నైపుణ్యా భివృద్ధి, శిక్షణా విభాగంలో అంతర్భాగంగా ఉన్న సిడాప్, గ్రామీణ యువతకు అవసరమైన ఉద్యోగ శిక్షణను అందించి వారి ఉపాధికి మార్గం చూపుతోంది.

ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిర్వర్తించి గణనీయంగా యువత ఉపాధిని పొందగలిగేలా ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నైపుణ్యాభివృద్ధికి గణనీయంగా నిధులు తీసుకువచ్చే క్రమంలో ప్రయత్నం చేస్తానన్నారు.





# జూన్ 2026 నాటికి భూసేకరణ పనులు

- అధికారులు ఇప్పటికే నిర్దేశించుకున్న పనులు కాలవ్యవధి కంటే ముందే పనులు పూర్తి కావాలి
- భూసేకరణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమిస్తాం
- పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసమీక్ష

మహానాడు: పోలవరం ప్రాజెక్ట్ ఒక ఐకానిక్ ప్రోజెక్ట్‌గా ప్రత్యేక గుర్తింపు తీసుకుని రావాల్సి అవశ్యకత ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని సమావేశ మందిరంలో మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, ఇరిగేషన్ , మైల్, అనుబంధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, దిశానిర్దేశనం చెయ్యడం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ , పోలవరం ప్రాజెక్ట్ పనులని యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలన్నారు. అందుకు నిర్దేశించిన పనుల విషయంలోను, టైమ్ లైన్స్ లక్ష్యాలను ముందుగా చెయ్యాల్సి ఉందన్నారు. వాస్తవత దృక్పథం తో పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను ఛేదించే క్రమంలో అధికారులు మరింత సమర్థవంతంగా పనితీరు చూపాల్సి ఉంటుందన్నారు. ఇరిగేషన్ అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు సాంకేతిక పరమైన అంశాలను గుర్తించి ఖచ్చితత్వం తో కూడి నిర్దుష్ట కాలములో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

వచ్చే సమావేశంలో పనుల పురోగతి, ప్రణాళిక అంశాల ప్రగతి పై సమీక్షా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మైలు రాళ్ళు చేరుకునేలా సాంకేతిక పరమైన అంశాలను గుర్తించి అడుగులు వేయడం ముఖ్యం అన్నారు. ఈ సీ ఆర్ ఎఫ్, డయ ఫ్రమ్ వాల్వ్ పనులను సమాంతరంగా చేపట్టాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 ను డిసెంబర్ 24 నుంచి ఫిబ్రవరి 26 నాటికి పూర్తి చేస్తామని అధికారులు తెలుపుగా డిసెంబర్ 25 నాటికి పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

గ్యాప్ 2 పనులు డిసెంబర్ 27 నాటికి బదులు ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర అనుబంధ పనులు మూడా సమాంతరంగా నిర్వహిస్తూ, యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చెయ్యాల్సి ఉంటుందన్నారు. లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ అనుసంధానం చేసే పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పనులు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. మెటీరియల్, ట్రెయిల్ రన్, సామాగ్రి తరలింపు అంశాల పై నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆచరణలో పెట్టడానికి అధికారులు, కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలన్నారు.

భూసేకరణ కి సంబంధించిన మానవ వనరులు మంజూరు చేయడం జరుగుతుందని , పర్యవేక్షణ చెయ్యడం కోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 26 జూన్ నాటికి భూసేకరణ సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

మార్గదర్శకాలు మేరకు అవసరమైన అనుమతులు మంజూరుకు ప్రతిపాదనలు పంపడం జరగాల్సి ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేయాలని, అందుకు నిర్దేశించిన లక్ష్యాలను ముందుగా చేయాల్సి ఉందన్నారు. వాస్తవంగా పనులు పూర్తి చెయ్యడం, అందుకు అనుగుణంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను ఛేదించే క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ ను ఒక ఐకానిక్ ప్రాజెక్ట్ గా ప్రత్యేక గుర్తింపు తీసుకొని రావాలని, అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. పనుల విషయంలో, పునరావాస తదితర అంశాలను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకే పోలవరం ప్రాజెక్ట్ పనులు చేపట్టడం జరగాల్సిన అవసరం ఉందన్నారు.

పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి చెందిన పనులు, పనుల పురోగతి సంబంధించిన వివరాలు పిపిటి ద్వారా స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ ముఖ్యమంత్రి కి వివరించారు. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన నివేదికను సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రికి స్టేజ్ వారీగా వివరించడం జరిగింది.

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. మనోహర్ , ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మిరియాల శిరీష దేవి, మద్దిపాటి వెంకట రాజు, బత్తుల బలరామ కృష్ణ, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్ , కామినేని శ్రీనివాస్, కొలికపూడి శ్రీనివాస రావు , పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, సలహాదారు & ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎమ్. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్లు వేట్రిసెల్వి , పి ప్రశాంతి, ఏ ఎస్ దినేష్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, పి ఐ పి చీఫ్ ఇంజనీర్ కె. నరసింహా రెడ్డి, కేడిఎస్ సి ఈ బి. రాంబాబు , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ కే. విజయనంద్, పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎమ్. రఘురాం, మెగా డైరెక్టర్ సి హెచ్ పి సుబ్బయ్య, మెయిల్ సిఓఓ ఏ. సతీష్ బాబూ, మేసర్స్ బేయర్ మ్యాక్స్, జెసి పి. ధాత్రి రెడ్డి, అభిషేక్ గౌడ, పి వో ఐటిడిఏ పీవో అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ కే. కల్పశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా యథేచ్ఛగా రేషన్ బియ్యం రవాణా

- మంత్రి నాదెండ్ల తనిఖీ చేసి పక్కనే ఉన్న రెండు వేర్‌హౌజ్‌లు ఎందుకు వదిలేశారు?
- తాట తీస్తామన్న పవన్ మాటలన్నీ తాటాకు చప్పుళ్లే
- అక్రమ రవాణాలో అధికార పార్టీ ముఖ్యనేత బంధువు
- బియ్యం అక్రమ రవాణాకు అధికార పార్టీ అండదండలు
- వారి కనుసన్నల్లోనే విదేశాలకు బియ్యం ఎగుమతులు
- విశాఖలో మంత్రి తనిఖీ చేసిన బియ్యం చైనాకు ఎగుమతి
- 10,600 టన్నుల తరలింపులో టీడీపీ ముఖ్యులు
- ఆ వివరాలు మంత్రి వెల్లడిస్తారా? మమ్మల్ని చెప్పమంటారా?.
- విశాఖపట్నంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

విశాఖపట్నం,మహానాడు: విశాఖ పోర్టు వేదికగా రేషన్ బియ్యం అక్రమ తరలింపులో కూటమి నాయకుల హస్తం ఉందని వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. విశాఖలో మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్)లో తనిఖీ చేసి పక్కనే ఉన్న రెండు వేర్‌హౌజ్‌లు ఎందుకు వదిలేశారని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ ముఖ్యనేత బంధువుది కావడం వల్లే వాటిలో తనిఖీలు చేయలేదా అని నిలదీశారు. వెంటనే ఆ



వేర్‌హౌజ్‌ల వివరాలు వెల్లడించాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఆరు నెలల్లో ప్రజలను ఉద్ధరించింది శూన్యం. ప్రతి దానికీ గత ప్రభుత్వాన్నే నిందిస్తూ, తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆరోపణలు.. కేవలం వైయస్సార్‌సీపీ మీద బురద చల్లడానికి చేస్తున్న దుష్ప్రచారం.

నిజానికి ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా చేస్తుంటే, వారు చెప్పినట్టు ఒక్కరి మీదనైనా ఉక్కుపాదం మోపారా? ఆరోజు కాకినాడ పోర్టుకి తనిఖీకి వెళ్లిన మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ మంత్రికి చెందిన షిప్‌ను తనిఖీ చేయకుండా ఎందుకు వదిలేశారు?. బియ్యం అక్రమ రవాణా చేసే వారి తాట తీస్తామన్న ఆయన మాటలన్నీ తాటాకు చప్పుళ్లే. అవన్నీ కాలయాపన కోసం చేస్తున్న డ్రామాలే.

విశాఖ నుంచి అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు రవాణా చేస్తున్నట్లు నిరూపించడానికి మేము సిద్ధం. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న టీడీపీకి అనుకూలమైన వ్యక్తుల వివరాలన్నీ మాకు తెలుసు. అలాంటిది ప్రభుత్వం తన యంత్రాగంతో విచారణ జరిపించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ)కు అనుబంధంగా విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్) పని చేస్తోంది. ఇక్కడి నుంచే వివిధ దేశాలకు ఎగుమతి దిగుమతులు జరుగుతుంటాయి.

కంటైనర్ కార్గోకు సంబంధించి కంటైనర్ ఫ్రీట్ స్టేషన్లు (సీఎఫ్ఎస్) ఉంటాయి. ఈనెల 9న మంత్రి నాదెండ్ల సీఎఫ్ఎస్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. అక్కడి బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిందని, అందుకే వెంటనే దాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. కానీ పక్కనే ఉన్నమరో రెండు వేర్‌హౌజ్‌లను మాత్రం పట్టించుకోకుండా వదిలేశారు. నిజానికి అక్కడే కోట్ల విలువైన వేల టన్నుల రేషన్ బియ్యం ఉంది. ఆ విషయం తెలిసే, మంత్రి అక్కడికి వెళ్లలేదు.

బ్రోకర్ సంస్థలతో కుమ్మక్కై , అది పీడీఎస్ బియ్యం అని తెలిసినా తనిఖీ చేయకుండా వెళ్లపోయారు. దీని వల్ల బియ్యం అక్రమ రవాణాకు ప్రభుత్వ పెద్దలే కవచంలా దగ్గరుండి ప్రోత్సహిస్తున్నట్టు అర్థమైపోతోంది. బియ్యం అక్రమ రవాణాలో మంత్రి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి విశాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ద్వారా రేషన్ బియ్యాన్ని సీఎఫ్ఎస్‌కి పంపించి యథేచ్ఛగా కంటైనర్లు దేశం దాటిస్తున్నారు.

టీడీపీ సానుభూతిపరుడిగా ఉండి షిప్పింగ్ వ్యవస్థను శాసించే స్థాయిలో ఉన్న ఆ వ్యక్తి ఇప్పటికే 60 కంటైనర్లలో బియ్యం తరలించగా, మరో 110 టన్నులు తరలిస్తున్నారు.

మొత్తం 10,600 టన్నుల బియ్యం దేశం దాటిస్తున్నారు. మరో వారంలో 90 కంటైనర్లలో బియ్యం తరలిం చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, ఈనెల 9న 483 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయాలని ఆదేశించిన మంత్రి, 48 గంటల్లో దానికి సంబంధించిన డాక్యు మెంట్లు, బిల్లులు సమర్పించాలని కోరినా, ఇప్పటికీ దానిపై ఎలాంటి స్పందన లేదు.

ఇంత అడ్డగోలుగా బియ్యం అక్రమ తరలిస్తున్న విషయం మాలాంటి వారికే తెలుస్తున్నప్పుడు, మంత్రిగా అధికారం చెలాయిస్తున్న వ్యక్తికి ఎందుకు తెలియడం లేదు?. వేల కోట్ల విలువ చేసే బియ్యం మీ కనుసన్నల్లో విదేశాలకు అక్రమంగా తరలి పోతుంటే మామీద ఆరోపణలు చేయడం సబబేనా? ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు.



జగ్గయ్యపేట పట్టణంలో గల ప్రభుత్వ ఆస్పత్రిలో హాస్పటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, సూపరెంటెండెంట్ డాక్టర్ హరీష్‌తో శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమావేశం ఏర్పాటు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



## పాఠ్యపుస్తక పఠనంతోనే మంచి విషయ పరిజ్ఞానం

- జాతీయ స్థాయి చేతిరాత పోటీల విజేతలకు అభినందనలు తెలిపిన కలెక్టర్

మచిలీపట్నం: పాఠ్యపుస్తకాలు చదివితే మంచి విషయ పరిజ్ఞానం పొందగలుగుతారని, కావున పాఠ్యపుస్తకాలు చదవటం అలవాటు చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు సూచించారు.

అఖిల భారత చేతి వ్రాత & గ్రాఫాలజీ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో 2024 జులై 14న దేశవ్యాప్తంగా నిర్వ హించిన జాతీయస్థాయి చేతిరాత పోటీలలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేతి వ్రాత చూస్తే క్యారెక్టర్ తెలుస్తుందనే నానుడి ఉందన్నారు. రైటింగ్ ప్రాక్టీస్ రాను రాను తగ్గుతున్న పరిస్థితులలో హ్యాండ్ రైటింగ్ పోటీలు విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తిని, స్ఫూర్తిని కలిగిస్తా మన్నారు. ఐఏఎస్ పరీక్షలు రాసేటప్పుడు హ్యాండ్ రైటింగ్ క్లాసులకు తాను వెళ్లిన విషయం కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.



## రాయల్ బ్రిటిష్ స్టైల్ థీమ్‌తో కె పార్టీ ఫ్యాషన్ షో

- లయన్ కిరణ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ థీమ్‌తో కె పార్టీ
- ఫ్యాషన్, గ్లామర్ ఎలిగెన్స్‌తో మెరిసిన ప్రత్యేక వేడుక

హైదరాబాద్ : హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం కొత్త కొత్త థీమ్ లతో జరుగుతున్న కె స్టైల్ పార్టీ ఈ సంవత్సరం కూడా అత్యంత ఆసక్తి చూచిన,కె పార్టీ ప్రియులకు తన కొత్త ఆలోచన తో లయన్ డాక్టర్ కిరణ్, సుచిరిండియా గ్రూప్ సీఈఓ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు బల్గేరియా గౌరవ కన్సల్, తన ప్రతిష్టాత్మక కె పార్టీని రాయల్ బ్రిటిష్ స్టైల్లో నగరంలో నిర్వహించారు. ఈ అద్భుత వేడుక, ఫ్యాషన్ షోతో పాటు సొగసుతో కూడిన వినోదానికి అందించారు. ఈ కార్యక్రమంలో సినిమా ప్రము ఖులు, వ్యాపారవేత్తలు, మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అతని అనుపమమైన శైలి, ఆకర్షణీయమైన వ్యక్తిత్వానికి ప్రసిద్ధుడైన డాక్టర్ కిరణ్, తన కీర్తి, దృక్పథం ఎందుకు ప్రశంసనీయం అనే విషయాన్ని మరోసారి నిరూపించారు.

చాలా వినూత్నంగా ఆలోచించి సరికొత్త థీమ్, సర్‌ప్రైజ్‌లు ఈ ఈవెంట్‌ను మరిచిపోలేని ఓ గొప్ప అనుభవంగా మార్చాయి. కె పార్టీ, మరోసారి హైదరాబాద్ లో హార్ట్ టాపిక్ గా నిలిచింది వచ్చే సంవత్సరం కె పార్టీ మరో ఎడిషన్ కోసం ఆసక్తి ఇప్పటికే మొదలైంది. తన సృజనాత్మకత, వినూత్నతకు ప్రసిద్ధుడైన లయన్ కిరణ్, మరొక విశిష్టమైన, ఉత్సాహ భరితమైన థీమ్‌తో తన ఆహ్వానితులను ఆకట్టుకోవడంలో ఎపుడు కొత్త గా ఉంటుంది.

వచ్చే సంవత్సరంలో లయన్ కిరణ్ తన విశిష్టమైన పార్టీ ప్రియుల కోసం మరో వినూత్న ఆలోచనలు తీసుకువస్తారో తెలుసుకోవడానికి మరింత ఆసక్తిగా ఉండండి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, డిసెంబర్ 2024

# జనసేనలోకి మంచు మనోజ్ దంపతులు?



హైదరాబాద్, మహానాడు: మంచు మనోజ్ ఆయన భార్య భూమా మౌనిక రెడ్డి జనసేనలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఆళ్లగడ్డలో తమ రాజకీయ ప్రవేశం గురించి మనోజ్, మౌనిక ప్రకటించే అవకాశం ఉందని మౌనికరెడ్డి సన్నిహితులు చెబుతున్నారు. మంచు కుటుంబంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో రాజకీయంగా బలపడాలని భావిస్తున్నారని సమాచారం.

ఆళ్లగడ్డ నుంచి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) తరపున మౌనిక సోదరి అఖిలప్రియ ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

2014–2019 వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కేబినెట్‌లో అఖిలప్రియ పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు మంచు మనోజ్ కు మంచి సంబంధాలున్నాయి. దీంతో మనోజ్ జనసేనలో చేరాలని భావిస్తున్నారని చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనోజ్ తండ్రి మోహన్ బాబు టీడీపీ తరపున రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఆయన వైఎస్ఆర్‌సీపీలో చేరారు.

# రైతుకు విత్తనాలు, ఎరువుల కొరత రానీయొద్దు

- రబీ, ఖరీఫ్ సీజన్ల ముందు జిల్లా స్థాయిలో అంచనా కేటాయింపులకు కసరత్తు
- రైతులకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు
- మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు
- ఎస్.హెచ్.జీలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, సహకార సంఘాల ద్వారా విక్రయాలు
- వేర్ హౌసింగ్ కార్పొరేషన్ బలోపేతానికి చర్యలు
- మార్క్ఫెడ్, ఏపీ సీడ్స్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, మహానాడు: రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, ప్రతి ఏటా జిల్లా స్థాయిలో కలెక్టర్, అధికారులు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల్లో పండే పంటల అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులకు నివేదిక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఉదయం ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీ సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించే అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్రంలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో 750 ఎకరాల్లో అందుబాటులో ఉన్నవిత్తన ఉత్పత్తి క్షేత్రాలను నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరు ధాన్యాలు, తృణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించేందుకు, సాగు ప్రోత్సహించేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.

రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35% రాయితీపై గోదాములు అద్దెకు ఇచ్చి గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత విక్రయించే వెసులుబాటు కల్పించాలని, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గోదాములు నూరు శాతం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, గోదా ముల మరమ్మతులు, అవసరమైన సిబ్బంది నియామకానికి తక్షణ చర్యలు చేపట్టి కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

రాయితీపై రైతులకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు అందించి, భూసారం పెంపు, నాణ్యమైన దిగుబడి వృద్ధికి కృషి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అవగాహన కల్పించి నూరు శాతం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువులు అవసరం మేరకు సరఫరా చేసి రైతులకు ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని మార్క్ఫెడ్ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎరువులు నల్లబజారులో అధిక ధరలకు విక్రయించే పరిస్థితి ఉండకూడదని, సహకార సంఘాల్లో ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్క్ఫెడ్ ఎండీ మంజీర్ జిలానీ సమూన్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బాంబ్ స్క్వాడ్ డీఎస్పీపై తేనెటీగల దాడి!

పోలవరం, మహానాడు: బాంబ్ స్క్వాడ్ డిఎస్పీ రామకృష్ణపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో డిస్పీ తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ఘటన పోలవరంలో జరిగింది. సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పోలవరంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్పిల్ వే గేట్ వద్ద ఆయన తనిఖీలు చేస్తున్న సమయంలో తేనెటీగలు ఆయనపై ఒక్కసారిగా దాడి చేశాయి.

ఈ దాడిలో రామకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో రాజమండ్రి ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

# సొంతూళ్ళలో ఇళ్ళ స్థలాలు!

- ఆర్-5 జోన్‌లో పట్టాలు పొందిన లబ్ధిదారులకు శుభవార్త
- అమరావతి మాస్టర్ ప్లాన్ ను గతంలో చెప్పిన విధంగానే అమలు
- వచ్చే 9 నెలల్లో అధికారులు అమరావతిలో ఉండేలా నివాసాలు
- నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం
- రాజధానిలోని నీరుకొండ పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి, మహానాడు: అమరావతిలోని ఆర్–5 జోన్‌లో పట్టాలు పొందిన వారికి గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలు కేటాయిస్తామని మంత్రి నారాయణ లబ్ధిదారులకు శుభవార్త చెప్పారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరించిందన్నారు. త్వరలోనే అమరావతి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మంగళగిరి మండలం నీరుకొండలో మాదల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు.

ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవ చేస్తున్న ఎంజీఆర్ ట్రస్ట్‌ను మంత్రి నారాయణ అభినందించారు. పేదల కోసం విద్య, వైద్య సేవలందించడాన్ని అభినందించారు. ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు. మంగళగిరిలో ఎయిమ్స్ ను గత టీడీపీ ప్రభుత్వంలోనే ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నామని, రాబోయే రోజుల్లో ప్రఖ్యాత వైద్య సంస్థలు అమరావతికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

### 9 నెలల్లో అమరావతిలో అధికారులకు నివాసాలు

రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టిందని, అయితే గత ప్రభుత్వం అమరావతి పనులు చేయలేదని...కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లతో గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసి ఇంజినీర్ల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తున్నామన్నారు..ఈ ప్రక్రియ జరగడానికే ఆరు నెలల సమయం పట్టిందన్నారు. అయితే ఇప్పటికే రాజధానిలో 20 వేల కోట్లకు పైగా పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది.

నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభం




అవుతుంది. ఏడాదిన్నర లోగా రోడ్లు పూర్తి చేస్తాం. రాబోయే తొమ్మిది నెలల్లో అధికారుల నివాసాలు కూడా సిద్ధం చేస్తాం. గతంలో చెప్పిన విధంగానే రాజధానిని తూ.చ తప్పకుండా పూర్తి చేస్తామని... మూడేళ్లలో రాజధాని నిర్మాణాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని గ్రామం నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుచేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్టు మంత్రి చెప్పారు. త్వరలోనే విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. రాజధానిలో రైతుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

## కోటప్పకొండ జ్యోతి దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

నరసరావుపేట, మహానాడు: నరసరావుపేటలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రతి ఏడాది సంప్రదాయంగా జరిగే జ్యోతి దర్శనానికి సకల ఏర్పాట్లు పూర్తి చేశామని ఎమ్మెల్యే చదలవాడ



అరవింద్ బాబు తెలిపారు. పాతకోటయ్య స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 150 కిలోలకు పైగా కర్పూరంతో జ్యోతి దర్శనం ఉంటుందన్నారు. మాల విరమణ స్వాములకు ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశామని చెప్పారు.

## అమృత్, జల్‌జీవన్‌తో త్వరలోనే ఇంటింటికీ మంచినీరు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు: అమృత్, జల్‌జీవన్ పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ మంచినీరు అందించే బృహత్ కార్యాన్ని త్వరలోనే నెరవేర్చబోతున్నట్టు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వెల్లడించారు. జగన్ రూ.10.50 లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టిపోయినా ఆ వడ్డీలు, వాయిదాలు కడుతూనే సీఎం




చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ భరోసా కల్పించారు. వాటిపై పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ.. ప్రజదర్బార్‌కు వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికం వైసీపీ అయిదేళ్ల పాలన అరాచకాలపైనే ఉన్నాయని తెలిపారు.

ప్రజా సమస్యలు, భూకబ్జాల కేసులు, భూదురాక్రమణలు, సహా కోకొల్లలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వినుకొండలోనూ అధికారుల్నే బెదిరించి మాఫియా నడిపారని, తమ స్థలాలు లాక్కున్నారని వాపోతున్నారని అన్నారు. ఇదే సమయంలో అధికారులంతా గంజాయి, మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని భావితరాలకు అందించాలన్నదే లక్ష్యంగా పనిచేయాలన్నారు. విజన్–2047 నాటికి ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త, ఇంటికో ఉద్యోగం, తలసరి ఆదాయం రూ.30 లక్షల కు పెంచడం, ఆరోగ్యాంధ్రప్రదేశ్అన్నీ సాకారం అవుతాయన్నారు.

## పెన్షనర్లు అందరికీ "పెన్షనర్స్ డే" శుభాకాంక్షలు

- ఏపీజేఏసీ

విజయవాడ, మహానాడు: భారత దేశ వ్యాప్తంగా నేడు(డిసెంబర్ 17వ తేదీ) "పెన్షనర్స్ డే" పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తూ రిటైర్ అయి పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు అందరికీ ఏపీజేఏసీ అమరావతి/విజయవాడ రాష్ట్రకమిటీ తరుపున "పెన్షనర్స్ డే" శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.యస్.యస్.యన్.పి. శాస్త్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీన్నారాయణ తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలో ఉన్న సుమారు నాలుగు లక్షలు మంది పెన్షనర్లు హక్కులు, డిమాండ్లు సాధన కోసం నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తూ ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ, ఏపిజేఏసి అమరావతికి అనుబంధంగా ఉన్న ఏపీ గవర్నమెంటు రిటైర్డు ఎంప్లాయీస్ అసోషియేషన్ కృషి చేస్తోందని వారు తెలిపారు.

అలాగే గత 11వ పీఆర్ సి అమలు సందర్భంగా పెన్షనర్లు కు రావాల్సిన డీఏ అర్రియర్స్, పీఆర్సీ అర్రియర్స్, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు చెల్లింపులు, గత ప్రభుత్వ హయాంలో కోల్పోయిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ స్లాబ్సును తిరిగి పాతపద్ధతిలో ఇప్పించేందుకు, పెన్షనర్/ ప్యామిలీ పెన్షనర్ చనిపోతే వారి కుటుంబంలో ఉన్న వితంతువులకు, విడాకులు పొందిన కుమార్తెలకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు కోసం కృషిచేస్తూ, ఇప్పటికే ప్రతి అంశంపై ముఖ్యమంత్రికి ఏపీ జేఏసీ అమరావతి పక్షాన ప్రత్యేక లేఖలు కూడా అందజేశామని పేర్కొన్నారు. ఇంకా, మరికొన్ని విషయాలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినట్టు వారు తెలిపారు.

# విద్యార్థి ఇష్టంగా చదవాలి కానీ కష్టంగా చదవకూడదు

- ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ దశమ వార్షికోత్సవ వేడుకలలో హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం

నంద్యాల,మహానాడు:

పట్టణ శివారులో ఉన్న ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనముగా కన్నుల విందుగా విజయవంతముగా జరిగాయి ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, చలనచిత్ర పరిశ్రమ ప్రముఖ హాస్య నటుడు విద్యావేత్త పద్మశ్రీ బ్రహ్మానందం పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎన్నుకొని అందులో ప్రతిభ కనబరచాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమములో 800 మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. పదివేల మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని ఇంతటి అద్భుతమైన కార్యక్రమమునకు వచ్చినందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని మొదటి నుండి పర్యవేక్షించిన సంస్థ అధినేత



శనివారపు కొండారెడ్డి కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

పద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ.. విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యను విద్యార్థి ఇష్టంగా చదవాలి కానీ కష్టంగా చదవకూడదు. తల్లిదండ్రులు ఎవరూ కూడా తమ పిల్లల మీద మానసికమైన ఒత్తిడి కి గురి చేయవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , మైన్స్ ఓనర్ దస్తగిరి రెడ్డి , జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి , గుండం శేషి రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ విజయ్ శేఖర్ పాల్గొన్నారు.



అమరావతి రాజధాని నిర్మాణానికి 92 ఏళ్ల వృద్ధురాలు రాష్ట్ర ప్రభుత్వానికి విరాళం అందించారు. తుళ్లూరు మండలం, అనంతవరం గ్రామానికి చెందిన బండ్ల వెంకటరత్నం అనే వృద్ధురాలు సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి రూ.1 లక్ష చెక్కును అందించారు. రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పడుతున్న శ్రమకు తోడ్పాటునందించాలని తాను భావించి ఈ విరాళాన్ని అందించినట్లు వెంకటరత్నం తెలిపారు. రాజధాని కోసం చొరవ చూపి చురుకుగా ముందుకొచ్చినందుకు ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, డిసెంబర్ 2024

# కాఫీ పంటను జీసీసీకి విక్రయించండి

- రైతులను కోరిన సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అరకువేలి, మహానాడు:** అరకువేలి మండలం సుంకరమెట్ట, బిసుపురం గ్రామాల పరిధిలో గల కాఫీ తోటలను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాఫీ సీజన్ దగ్గర పడింది కాబట్టి రైతులందరు కాఫీని జీసీసీకి విక్రయించేలా చూడాలని కోరారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని కోరారు.

దళారుల చేతిలో మోసపోకూడదని, జీసీసీ కాఫీ పంటకు మంచి రేటు ఇస్తుందన్న విషయాన్ని రైతులు తెలుసుకోవాలన్నారు. జీసీసీ ఇచ్చేంత రేటు ఏ సంస్థ ఇవ్వడం లేదని, రైతులకు రుణాలు కూడా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి త్రినాథ్, అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నుయిక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రి!

- సౌకర్యాల కల్పన, వసతుల పెంపునకు రూ.38.32 కోట్లు
- ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ
- హామీ అమలు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి, మహానాడు:** పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల




కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిఠాపురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనపు సిబ్బంది రానున్నారు. ఆస్పత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం




రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు. పెరిగిన ఆస్పత్రి సామర్థ్యానికి అనుగుణంగా 66 మంది అదనపు వైద్య సిబ్బందిని నియమించనున్నారు. వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది దీనిలో ఉంటారు. అదనపు విభాగాలు రానున్నాయి.

పిఠాపురం ఆస్పత్రికి జనరల్ సర్జన్, చెవి–ముక్కు–గొంతు నిపుణులు, కంటి వైద్యం, ఆర్థోపెడిక్స్, పెథాలజీ, డెంటల్, రేడియాలజీ వంటి కీలక విభాగాలు రానున్నాయి. నర్సింగ్, వైద్య సిబ్బంది పెరగనున్నారు. ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ఆరు నెలలలోపునే అమలు కావడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య వసతులు కల్పన సాధ్యమవుతోంది. పిఠాపురం పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలతోపాటు సమీపంలో పలు నియోజక వర్గాల ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**మైలవరం, మహానాడు:**

రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తప్ప, మిగతా సమయం అంతా అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నట్టు మైలవరం శాసన సభ్యుడు సంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో సిమెంటు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. వెల్వడం గ్రామ ప్రముఖులు దాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి సొంత నిధులతో గ్రామం మొత్తం నూరుశాతం మిగిలిపోయిన సిమెంట్ డ్రెయిన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసన సభ్యుడు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. వెల్వడం గ్రామ ప్రముఖులు, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమిపై మమకారంతో స్వగ్రామమైన వెల్వడంలో ప్రవాస భారతీయులు లకిరెడ్డి హనిమిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజల



తరపున హనిమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లకిరెడ్డి కుటుంబ సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా ప్రవాస భారతీయులు ముందుకు వచ్చి వారి స్వగ్రామాల అభివృద్ధికి చేయూతనందించాలని అన్నారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కరెంట్ షాక్ ఇస్తే దాన్ని రేవంత్ సోదరులు వీడియోకాల్‌లో చూసి ఆనందించారు

- తెలంగాణ , కొడంగల్ రేవంత్ రెడ్డి అయ్య జాగీరా?
- అనుముల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల అరాచకాలు
- లగచర్ల అంశంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల నిరసన
- మీడియా పాయింట్‌లో మాట్లాడిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహానాడు**

కాంగ్రెస్ ఆధ్వర్యంలోని అరాచకమైన, నికృష్టమైన, నీచమైన ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు చూస్తున్నారు. తమ భూమిని తాము కాపాడుకునేందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటే ఇయ్యమని చెప్పినందుకు, చేయని తప్పుకు లగచర్ల గ్రామానికి చెందిన గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులు గత 30 రోజులకు పైగా జైల్లో పెట్టింది ఈ ప్రభుత్వం. తమ భూములు ఇవ్వమని చెప్పినందుకు అక్రమంగా కేసులు పెట్టడంతో పాటు థర్డ్ డిగ్రీ టార్చర్ కూడా చేసింది.

గిరిజన రైతన్నలపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతోపాటు.. కరెంటు షాక్ పెట్టి థర్డ్ డిగ్రీని రేవంత్ రెడ్డి సోదరులు, వీడియో కాల్ లో చూసి ఆనందించిన నీచమైన ప్రభుత్వము ఇది. ఫార్మా విలేజ్ వెనక్కి తీసుకున్న ప్రభుత్వం...పారిశ్రామిక కారిడార్ పేరిట భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తుంది. బయట ఉన్న గిరిజనులను వేధించే ప్రయత్నం ఇంకా కొనసాగిస్తున్నది గిరిజన రైతన్నల కుటుంబాలను కూడా పోలీసులు వేధిస్తున్నారు. ఈ లగచర్ల విషయంలో అనుముల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చేసిన అరాచకాలు, థర్డ్ డిగ్రీ టార్చర్ ను బయట పెట్టేదాకా అంశాన్ని వదిలిపెట్టం.

ఈ అంశంలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకువస్తాం. ఇంత కీలకమైన అంశాన్ని పక్కన పెట్టి పర్యాటక రంగం పైన చర్చ పెడతామన్న సన్యాసి రేవంత్ రెడ్డి. సొంత నియోజకవర్గ ప్రజలను జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి, ఈ అంశం పైన చర్చ పెట్టకుండా పర్యాటక శాఖ పైన చర్చ పెట్టిన సన్నాసి రేవంత్ రెడ్డి. 100 సార్లు ఢిల్లీకి టూరిజం చేసి వచ్చిన ముఖ్యమంత్రి, మంత్రులు 100 పైసలు కూడా తేలేదు. అందరినీ జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి ముందుకు పోతుండు. జైల్లో ఉన్న 40 మందికిపైగా రైతన్నలతో పాటు మా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డికి న్యాయం లభిస్తుందన్న విశ్వాసం మాకు ఉంది. ఈ తెలంగాణ కానీ, కొడంగల్ గానీ రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? ఈ అంశం పైన శాసనసభలో చర్చ పెట్టడానికి దమ్ములేక పారిపోయిన దద్దమ్మ రేవంత్ రెడ్డి.



ఈరోజు సభ నుంచి పారిపోయిన వదిలిపెట్టాము. రేపు మరొక రూపంలో వస్తాం. అదానీతో జరుగుతున్న అవినీతిపైన సభలోకి వచ్చి చర్చిద్దాం అంటే అడ్డుకున్న రేవంత్ రెడ్డి ఈరోజు లగచర్ల పైన కూడా పారిపోయారు. లగచర్ల అంశం పైన చర్చ పెడదామంటే సమాధానం చెప్పడం చేతగాక అసెంబ్లీని వాయిదా వేసుకొని పారిపోయింది. లగచర్ల ప్రజలందరి వెంట భారత రాష్ట్ర సమితి ఉన్నది భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ ఉన్నారు.

35 రోజులపాటు అక్రమంగా ప్రభుత్వం జైలులో నిర్బంధించిన వారికి కోర్టులు న్యాయం చేస్తాయన్న విశ్వాసం మాకు ఉంది. హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేసిన తర్వాత సేకరించిన 14వేల ఎకరాలను తిరిగి రైతులకు ఇష్టమని చెప్పిన ప్రభుత్వం ఇది. కానీ హైకోర్టులో ఫార్మా సిటీ రద్దు చేయలేమని చెబుతూనే... ఫార్మా పరిశ్రమల కోసం ఇతర చోట్ల పేద భూములను గుంజుకుంటున్న అరాచక ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దే దాకా... వారిపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకునేదాకా ముఖ్యమంత్రి రైతన్నలకు క్షమాపణ చెప్పేదాకా భారత రాష్ట్ర సమితి పోరాటం కొనసాగుతుంది. శాసనసభ కొనసాగినన్ని రోజులు ఈ అంశాన్ని వెంటాడుతాం గిరిజన రైతుబిడ్డ హీర్య నాయక్ కు బేడీలు వేసి చికిత్స చేస్తున్న దుర్మార్గపు పరిస్థితి. రైతన్న చేతులకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వాన్ని ఎండగడతాం.









# టీడీపీ సానుభూతిపరులపై వైసీపీ నేతల దాడి!

- గ్రీవెన్స్‌లో బాధితుల మొర
- మహిళ ఫోన్ హ్యాక్ చేసి లైంగిక వేధింపులు
- పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్య వైఖరి
- భూ సమస్యలపై వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

**మంగళగిరి, మహానాడు:** పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన షేక్ జానిబాషా విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీలో యాక్టివ్ గా ఉన్నానన్న కారణంతో తనపై నాటి వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మణాయుడు అనుచరులు పగబట్టి.. తమ ఇంటిపైకి దాడికి వచ్చి కర్రలు, రాడ్లతో ఇంట్లో సామాన్లను ధ్వంసం చేశారని.. తమను కొట్టి చంపేస్తామని బెదిరించారని.. తమపై దాడి చేసిన పీఎస్ ఖాన్‌తో పాటు మిగిలిన వారందరిపై కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కేఎస్ జవహర్, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అర్జీను స్వీకరించి విచారణ జరి పించి న్యాయం జగిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు.



- అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలానికి చెందిన కాకర్ల సుబ్బరాయుడు విజ్ఞప్తి చేస్తూ.. నాటి వైసీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో పలువురి దళితులను తమపైకి ఉసిగొలిపి.. టీడీపీకి ఓట్లు పడకుండా పోలింగ్ బూత్ లో ఘర్షణకు దిగి.. తమపైనే అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించారని.. దానిపై విచారించి తమపై అక్రమ కేసును రద్దు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం సీతారామపురం గ్రామంలో 2018 –2019 న వీధిలైట్ల ఏర్పాటుతో పాటు పిడబ్ల్యూడి పనులు, పారిశుధ్య పనుల నిర్వహణతో పాటు గ్రామంలో చేసిన వివిధ పనులకు తనకు రావాల్సిన రూ. 6,80,000 నేటికి రాలేదని.. దయచేసి తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని మాజీ సర్పంచ్ బాణావత్తు రాములు విజ్ఞప్తి చేశారు.
- కంచికచర్ల చెందిన ఓ మహిళ విజ్ఞప్తి చేస్తూ.. కంభం గ్రామానికి చెందిన వెంకట రాంభూపాల్ రెడ్డి అనే వ్యక్తి తన ఫోన్ ను హ్యాక్ చేసి తన, తన ఫ్యామిలీ ఫోటోలను



మార్ఫింగ్ చేస్తూ.. లైంగికంగా తనతో కాలవాలని బెదిరిస్తున్నారని.. తన వద్ద నుండి రూ.7 లక్షలు తీసుకోవడమే కాకుండా.. దారిలో వెళ్తుంటే తనపై



బలాత్కారం చేశారని.. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే రాంభూపాల్ రెడ్డిపై చర్యలు తీసుకోలేదని. మహిళలను వేధిస్తున్న వ్యక్తికి పోలీసులు అండగా ఉండటం బాధామకరమని అతనిని వెంటనే అరెస్ట్ చాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

- పల్నాడు జిల్లా కారెంపూడి మండలానికి చెందిన లింగాల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తన సోదరుడు భార్యను వైసీపీ నేతలు టీజ్ చేయడంతో ప్రశ్నించన తన తమ్ముడు లింగాల లక్ష్మీ నారాయణపై దాడి చేసి కాళ్లు విరగ్గొట్టారని.. దానిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా నాడు పట్టించుకోలేదని.. తాము టీడీపీ అనుకూలంగా ఉండటంతోనే కేసును నిరుగార్చారని.. తన తమ్ముడిని కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన పిచ్చయ్య విజ్ఞప్తి చేస్తూ.. తాము గతంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమిలో గ్రామస్తులు కొందరు తమకు దారి ఉందని తాము సాగుచేసుకున్న పంటను ధ్వంసం చేస్తున్నారని.. వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసులు పట్టించుకోవడంలేదని. ఆ భూమిలో ఎటువంటి బాట లేదని రెవెన్యూ అధికారులు తెల్చి చెప్పారని.. అయినా తమ పంటను ధ్వంసం చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని నేతలకు పిచ్చయ్య విజ్ఞప్తి చేశారు.
- నెల్లూరు జిల్లా సైదాపురం మండలం వేముల చేడు గ్రామానికి చెందిన దాసరి గాయత్రి విజ్ఞప్తి చేస్తూ.. డక్కిలి గ్రామానికి చెందిన సాయిప్రసాద్ అతని స్నేహితుడు తనను మోసగించి తన వద్ద 25 లక్షలు తీసుకుని మోసం చేశారని.. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రాంపురం గ్రామానికి చెందిన ముల్లా ఖాతూన్ బీ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో తమ పేరిట మంజూరైన హౌసింగ్ లోన్ డబ్బులను మరొకరికి ఇచ్చి తమను అధికారులు మోసం చేశారని.. దీనిపై వారిని అడిగితే తమపై దౌర్జన్యానికి వస్తున్నారని తమను మోసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 17, డిసెంబర్ 2024

# సీఎం ఢిల్లీ వెళ్లి సాధించేదేమిటి?

- తెలంగాణ శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: కేసీఆర్ హయాంలో సగటున ఏడాదికి 27 బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క బీసీ గురుకుల పాఠశాల కూడా ఏర్పాటు చేయలేదు. కనీసం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కానీ ప్రభుత్వానికి లేకపోవడం దారుణం. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో కేవలం 19 బీసీ సంక్షేమ పాఠశాలను ఏర్పాటు చేసింది.

పదేళ్లలో కేసీఆర్ 275 బీసీ పాఠశాలలను, 31 బీసీ డిగ్రీ కాలేజీలను, ప్రత్యేకంగా బీసీలకు రెండు వ్యవసాయ కాలేజీలను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఫీజు రియింబర్స్ మెంట్ కింద రూ. 14 వేల కోట్లు విడుదల చేసింది. 2230 బీసీ విద్యార్థుల విదేశీ విద్యకు రూ. 450 కోట్లు ఖర్చు చేశాము.

నెలకు రెండుమూడు సార్లు ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. మరి ప్రతి జిల్లాకు రావాల్సిన నవోదయా విద్యాలయాలను ఎన్ని సాధించారు ? వెనుకబడిన జిల్లాలకు నిధులు సాధించారా ? ఇన్ని సార్లు ఢిల్లీ వెళ్లడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు ఏం తీసుకొచ్చారు?

# గౌడ సభలో గత్తర.. సారీతో సరి!

( మార్తి సుబ్రహ్మణ్యం)

నాయకత్వం తమ అవసరాలకు ఎన్ని సర్దుబాట్లయినా చేసు కుంటుంది. అవసరార్థ రాజకీయం చేస్తుంటుంది. అందులో జరిగే తప్పులను పట్టించుకోదు. కార్యకర్తల మనోభావాలతో పని లేకుండా, తన నిర్ణయాలు తాను తీసుకునే 'కొత్త తరహా నాయకత్వం' వచ్చేసింది.

కానీ కార్యకర్తలు మాత్రం నాయకత్వం తీసుకునే నిర్ణయాలను నిర్భయంగా నిలదీస్తారు. తప్పులు జరిగితే కడిగేసేందుకు ఏ మాత్రం వెనుకాడరు. తన మెడపై వైసీపీ మూకలు కత్తి పెట్టి జగన్ జిందాబాద్ అనకపోతే చంపేస్తామని బెదిరిస్తే.. తన ప్రాణం పోయినా అననంటూ ఆ కత్తితో తానే మెడ కోసుకున్న చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలున్న పార్టీ అది. అదే తెలుగుదేశం ప్రత్యేకత! దేశంలో ఏ ప్రాంతీయ పార్టీలోనూ కనిపించని కరుడుగట్టిన కార్యకర్తలున్న పార్టీ అది!!

తప్పు చేస్తే ఎవరినయినా నిగ్గదీసి కడిగిపారేసే టీడీపీ కార్యకర్తలకు.. గత ఆరునెలల నుంచి జరుగుతున్న పరిణామాలు, తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చడం లేదు. రణమే తప్ప







రాజీ ఎరుగని పసుపు సైన్యం.. నయా 'రాజీ'కీయాలను సహించలేక ఉడికిపోతోంది.

దానిని వేలెత్తిచూపుతూ సోషల్‌మీడియా సైన్యం పుంఖాను పుంఖాల పోస్టులు పెడుతోంది. టీడీపీ కార్యకర్తకు కోపం వస్తే అంతే. అసలు పసుపు సైన్యానికి కోపం వస్తే ఎలా ఉంటుందో తెలుసా? నూజివీడు గత్తరలా ఉంటుంది!

నూజివీడులో జరిగిన సర్దార్ గౌతులచ్చన్న విగ్రహావిష్కరణలో వైసీపీ నేత జోగి రమేష్ హాజరవడం పసుపు సైన్యం ఆగ్రహానికి కారణమైంది. మంత్రి పార్థసారథి, లచ్చన్న మనుమరాలైన టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరైన ఆ సభలో.. మాజీ మంత్రి, చంద్రబాబు ఇంటిపై వైసీపీ మూకలతో దాడికి దిగిన జోగి రమేష్ కూడా వేదిక పంచుకున్న వైనంపై కన్నెర్ర చేస్తూ, సోషల్‌మీడియా పసుపు సైన్యం.. ఉదయం నుంచి అవిశ్రాంతంగా విమర్శల వర్షం కురిపిస్తూనే ఉండటం, పార్టీని ఖంగుతినిపించింది. ఆ ఘటనపై కార్యకర్తలు ఆ స్థాయిలో ప్రతిస్పందిస్తారని నాయకత్వం ఊహించలేదు. సాన సతీష్‌కు రాజ్యసభ ఇచ్చిన తర్వాత వెల్లువెత్తిన నిరసనకు మించిన స్వరం..నూజివీడు ఘటనలో ప్రతిధ్వనించడం విశేషం.

## మీరూ మీరూ ఒకటే.. ఎటొచ్చీ మేమే పిచ్చోళ్లం..



ఇక రేపు గుడివాడలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు అసెంబ్లీ బాబు భార్యను, బాబు, లోకేష్‌ను తిట్టిపోసిన కొడాలి నాని, వంశీని కూడా పిలిచి వేదిక ఎక్కించండి.. మీకు మా మానోభా వాలతో పని లేదు. అధికారం వచ్చిన తర్వాత మా అవసరం లేదు.. ఆరునెలల నుంచి రాజీలే తప్ప రణం ఎక్కడిది?.. దీని కోసమేనా మేం జగన్‌తో యుద్ధం చేసింది? మేం కిందస్థాయిలో ప్రత్యర్థులతో యుద్ధాలు చేస్తూ సర్వం నష్టపోతుంటే.. మీరు పైస్థాయిలో సర్దుకుపోతారా?.. కార్యకర్తల గళం వినిపించ కుండా గొంతునొక్కినా.. ఇది మా పార్టీ. మా గళం వినిపిస్తూనే ఉంటాం. పార్టీని కాపాడుకుంటాం.. అంటూ పసుపు సైనికులు శరపరంపరగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.

దానితో దిద్దుబాటుకు దిగిన మంత్రి పార్థసారథి ప్రెస్‌మీట్ పెట్టి మరీ క్షమాపణ కోరారు. కార్యకర్తల మనోభావాలు గాయ పరిచినందుకు సారీ చెప్పారు. అది అనుకోకుండా జరిగిన ఘటన మాత్రమేనన్నారు. తాను ఈ విషయాన్ని తనను హత్తుకుని గౌరవించిన చంద్రబాబునాయుడును కలసి వివరిస్తానన్నారు. జోగిని తాను ఆ సభలోనే చూశానన్నారు.

ఇక గౌతు శిరీష అయితే.. తనను ఇన్నాళ్లూ సమర్థించిన టీడీపీ సోషల్‌మీడియా దళమే, తనపై విమర్శలు చేయడాన్ని తట్టుకోలేకపోతున్నానని వాపోయారు. అది తాను నిర్వహించిన కార్యక్రమం కాదని, తన నియోజకవర్గం కూడా కాదన్నారు. నిర్వహకులు పిలిస్తే వెళ్లి, తాతగారి విగ్రహాన్ని ఆవిష్కరించానని వివరణ ఇచ్చుకున్నారు. తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని, టీడీపీతో తమది దశాబ్దాల బంధమని గుర్తు చేశారు. పోతుల సునీతను టీడీపీలో చేర్చుకుంటానంటే, తొలుత వ్యతిరేకించింది తానేనని గుర్తు చేశారు. ఇకపై ఏ కార్యక్రమానికయినా వెళితే, నిర్వహకులు ఎవరెవరిని పిలిచారని తెలుసుకున్న తర్వాతనే వెళతానని హామీ ఇచ్చారు. దానితో పుసుపు దళం సోషల్‌మీడియా సైనికులు శాంతించారు.

ఇక ఆ సభలో ప్రసంగించిన మాజీ మంత్రి జోగి రమేష్.. సర్దార్ గౌతులచ్చన్న జయంత్యుత్సవాన్ని, హైదరాబాద్ రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

నిజానికి టీడీపీ సోషల్‌మీడియా సైన్యం గత ఆరునెలల నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్లోని తప్పులను, నిర్భయంగా ఎండగడుతూనే ఉంది. ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎస్పీలు, ఐఏఎస్ నియామకాల్లో జరిగిన తప్పులను విమర్శించడంతో, పార్టీ నాయకత్వం కూడా దిద్దుబాటు చర్యలకు దిగి, వాటిని సరిచేసుకున్న ఘటనలు బోలెడు.

తాజాగా రేషన్ బియ్యం కుంభకోణంపై వేసిన సిట్‌లో వైసీపీకి శ్రమదానం చేసి, ఎన్నికల్లో దర్శి వైసీపీ అభ్యర్థి విజయానికి సహకరించిన డీఎస్పీతోపాటు, మరో ఇద్దరిని ఎలా నియమించారంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. దానితో అసలు సిట్ సభ్యుల మొత్తాన్ని మార్చివేయాల్సి వచ్చింది. గతంలో తుళ్లూరు సీఐ నియామకంలోనూ తప్పులో కాలేస్తే, సోషల్‌మీడియా సైన్యం కన్నెర్ర చేసిన తర్వాతగానీ దిద్దుబాటుకు దిగలేకపోయింది.

ఇక గత జగన్ సర్కారుతో అంటకాగిన మెగా కంపెనీ, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ వంటి కంపెనీలపై ఇప్పటిదాకా చర్యలు తీసుకోకుండా, వారినే కొనసాగిస్తున్న వైనం పైనా పసుపు దళం ఇప్పటికీ విమర్శలవర్షం కురిపిస్తూనే ఉంది. తాజాగా సీఎం చంద్రబాబునాయుడు, మెగా కంపెనీ అధినేత కృష్ణారెడ్డి గ్రామం డోకిపర్రుకు వెళ్లడాన్ని సైతం పసుపు దళం తప్పుపట్టడం ప్రస్తావనార్హం. సూటిగా చెప్పాలంటే.. పార్టీకి ప్రతిపక్షం లేకపోయినా.. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లోని లోపాలను నిర్మొహమాటంగా, నిటారుగా నిలబడి నిలదీస్తున్న సోషల్‌మీడియా పసుపు దళమే ఇప్పుడు నిఖార్సయిన ప్రతిపక్షంలా పని చేస్తోందని చెప్పకతప్పదు. సద్విమర్శలతో, నిస్వార్థ సూచనలతో టీడీపీ సోషల్‌మీడియా సైనికులు పార్టీ-ప్రభుత్వానికి వేగు చుక్కలా పనిచేస్తున్న పరిస్థితి.

# బాబు నాయకత్వంలో విపత్తు ఏదొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం

- గన్నవరం 'ఎన్ఐడీఎం'లో మూడ్రోజుల శిక్షణ సదస్సును ప్రారంభించిన హెూంమంత్రి వంగలపూడి అనిత
- జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్ సందర్శన
- ఎన్డీఆర్ఎఫ్ ఉపయోగించే అత్యాధునిక పరికరాల పరిశీలన
- విపత్తు నిధులకు కూటమి ప్రభుత్వంలో ఏ డోకా లేదు

అమరావతి,మహానాడు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విపత్తు ఏదొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. విపత్తు నిధులకు కూటమి ప్రభుత్వంలో ఏ డోకా లేదని ఆమె స్పష్టం చేశారు. గన్నవరంలోని ఎన్ఐడీఎం క్యాంపస్ వేదికగా ఏపీలో తొలిసారిగా నిర్వహిస్తోన్న విపత్తు ముప్పు తగ్గింపుపై మూడ్రోజుల శిక్షణ సదస్సును తొలిరోజు ముఖ్య అతిథిగా హాజరై హెూంమంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ ..రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబు ఆదేశాలతో అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎన్ఐడీఎమ్ వంటి సంస్థలు ఇస్తున్న శిక్షణను అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రమాద అంచనా, ముందస్తు అవగాహన, విపత్తులు సంభవించినప్పుడు స్పందనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హెూంమంత్రి పేర్కొన్నారు.



ఎన్డీఆర్ఎఫ్ తరహాలో ఎస్డీఆర్ఎఫ్ కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని హెూంమంత్రి కోరారు. 1300 మంది రాష్ట్ర అధికారులు, 34,000 మంది జిల్లాలలోని క్షేత్రస్థాయి స్థాయి అధికారులతో విడతల వారీగా శిక్షణ అందించి విపత్తు నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేస్తామని హెూంమంత్రి వెల్లడించారు.

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించుతున్నట్లు హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో



సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తెలిపారు.

విజయవాడలో వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల పనితీరు ఆదర్శంగా నిలిచిందని హెూంమంత్రి ప్రశంసించారు. సముద్రంలో వేటగాళ్లను అప్రమత్తం చేసే సాంకేతిక పరికరాలను గత వైసీపీ ప్రభుత్వం మూలన పడేసిందని హెూంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేయడం ద్వారా మత్స్యకారుల ప్రాణాలకు పొంచి ఉన్న హానిని సైతం లెక్కచేయలేదన్నారు.

కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హెూంమంత్రి అనిత సందర్శించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ (ఎన్ఐఎండీ) క్యాంపస్ బావుందని హెూంమంత్రి మెచ్చుకున్నారు. తుపాను, వరదల వంటి అత్యవసర పరిస్థితుల్లో క్షణాల్లో స్పందించి సహాయక చర్యలు చేపట్టే బలగాల సంసిద్ధత గురించి ఆరా తీశారు. విపత్తును బట్టి ఎన్డీఆర్ఎఫ్ ఉపయోగించే అత్యాధునిక పరికరాల ప్రదర్శనను తిలకించారు.

కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ప్రమాదానికి ఎదురీదే ఎన్డీఆర్ఎఫ్ బలగాల భద్రత గురించి కూడా హెూంమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ కూర్మనాథ్,కల్నల్ పి.ఎస్.రెడ్డి, ఎన్ఐడీఎం సౌత్ క్యాంపస్ జాయింట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.









జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, డిసెంబర్ 2024

### డిసెంబర్ 2026 నాటికి రైల్వే, జాతీయ రహదారుల
# ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలి

- పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకుని, సకాలంలో పనులు పూర్తి చేయాలని నేషనల్ హైవే, రైల్వే శాఖ అధికారులకు మంత్రి ఆదేశం
- భూసేకరణ, అటవీ క్లియరెన్స్ త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూశాఖ అధికారులకు మంత్రి ఆదేశం
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం



**అమరావతి:** రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.

సచివాలయంలోని ఆర్ & బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, రైల్వే, అటవీ, రెవెన్యూ, గనుల శాఖ ఉన్నతాధికారులతో నేడు టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ & బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, వి. రామచంద్ర, ENC (ఆర్ & బీ), శేషు కుమార్, CE (ఆర్ & బీ), మాధవి సుకన్య CE (ఆర్ & బీ), రాకేష్ కుమార్ RO (MORTH), పార్వతీశం PD (NHAI) దీప, అటవీ శాఖ కన్సర్వేటివ్ ఆఫీసర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI), కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ (MoRTH) ఆధ్వర్యంలో), రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించడం జరిగింది. ఒక నిర్ణీత కాల వ్యవధిని పెట్టుకుని ఆయా ప్రాజెక్టుల పనులు సకాలంలో ప్రారంభించి, పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.

ముఖ్యంగా ఈ సమావేశంలో నేషనల్ హైవేలు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్, నిధులు విడుదల, అలైన్ మెంట్ మార్పులు, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఆయా శాఖల మధ్య సమన్వయం వంటి సమస్యల పరిష్కారానికి మంత్రి ఆధ్వర్యంలోని టాస్క్ ఫోర్స్ కమిటీ పలు కీలక సూచనలు చేయడం జరిగింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు జాతీయ రహదారులకు సంబంధించి అన్ని పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి.. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నేషనల్ హైవే పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇందుకనుగుణంగా జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ, అటవీ క్లియరెన్స్, మైనింగ్ సమస్యలను నిర్దిష్టమైన కాలపరిమితిలో పూర్తి చేయాలని ఈ సమావేశంలో మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియను డిసెంబర్ 31 నాటికి 60 శాతం, జనవరి 31 నాటికి 100 శాతం పూర్తి చేస్తామని రెవెన్యూ అధికారులు మంత్రికి తెలిపారు.. అలాగే అటవీ క్లియరెన్స్ సమస్యలను జనవరి 15 నాటికి 70 శాతం, ఫిబ్రవరి 15 నాటికి 100 శాతం పరిష్కరిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో నేషనల్ హైవే ప్రాజెక్టులకు సంబం ధించి 23 అటవీ క్లియరెన్స్ ప్రాజెక్టుల పనులు అపరిష్కృతంగా ఉండగా, ఇందులో 18 పనులు ఇప్పటికే ప్రోగ్రెస్ లో ఉండగా.. వీటిలో 9 అటవీ క్లియరెన్స సమస్యలను జనవరి 15 నాటికి, మిగిలిన 9 అటవీ క్లియరెన్స్ సమస్యలను ఫిబ్రవరి 15 నాటికి పరిష్కరిస్తామని అటవీ శాఖ అధికారులు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్, అలైన్ మెంట్ సమస్యలతో పాటు, స్థానికంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఆయా ప్రాజెక్టులు పనుల పురోగతి, నిధులు వంటి అంశాలపై అధికారుల నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకుని, అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నూతన రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి రైల్వే శాఖ నిధులతోనే భూసేకరణ ప్రక్రియ, రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని రైల్వే శాఖ అధికారులకు మంత్రి సూచించారు. రాష్ట్రంలో గతిశక్తి ప్రాజెక్టు క్రింద ఉన్న (ROB) / (RUB) లెవెల్ క్రాసింగ్ మూసివేతకు సర్టిఫికేట్ లు వెంటనే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

### నేపాల్‌కు ఎర్రచందనం స్మగ్లింగ్‌పై
# పవన్ ఇప్పుడు మాట్లాడరేం?

- అటవీశాఖ మంత్రిగా ఏం చర్యలు తీసుకున్నారు?
- అప్పుడు ఆరోపణలు చేసి ఇప్పుడెందుకు మౌనం?
- కర్నూలు జిల్లాకు చెందిన ఓ టీడీపీ నేత స్మగ్లర్
- ఆ తర్వాత ఆయన సినిమా నిర్మాతగా ఎదిగాడు
- తాను పెళ్లి చేసుకున్న హీరోయిన్ కూడా స్మగ్లర్
- ఎర్రచందనం స్మగ్లింగ్‌లో ఆమె పట్టుబడింది
- వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి




**తాడేపల్లి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరునెల ల్లోనే పెద్ద ఎత్తున ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి మండిపడ్డారు. ఎర్రచందనాన్ని అక్రమంగా తరలించి, కోట్ల రూపాయలు దండుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీ నాయకులదే. నాడు చంద్రబాబు హయాంలో కొందరు టీడీపీ నేతలు ఎర్రచందనం స్మగ్లర్లుగా మారి పెద్ద ఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డారు. కర్నూలు జిల్లా చాగల్లు మండల పరిషత్ అధ్యక్షుడు మస్తాన్‌వలీ, అప్పటి ప్రభుత్వంలోని పర్యాటక శాఖ మంత్రికి ముఖ్య అనుచరుడు. ఆయన పెద్ద ఎత్తున ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ ఆర్జించిన సొమ్ముతో తరువాత సినిమా నిర్మాతగా మారాడు. తన సినిమాలో నటించిన హీరోయిన్‌ను పెళ్లి చేసుకున్నాడు. చివరికి ఆమె కూడా అదే ఎర్రచందనం స్మగ్లింగ్‌లో భాగస్వామిగా మారి పట్టుబడింది. ఇదీ టీడీపీ నేతలకు ఎర్రచందనం స్మగ్లింగ్‌తో ఉన్న అనుబంధానికి ప్రత్యక్ష నిదర్శనం.

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గతంలో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని లక్ష్యంగా చేసుకుని నేపాల్‌కు ఎర్రచందనం తరలిపోయిందని ఆరోపించారు. మరి అటవీశాఖను కూడా నిర్వహిస్తున్న మంత్రిగా ఇప్పటి వరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు? నిజంగా నేపాల్‌కు తరలిపోతే ఎందుకు దానిపై కేసులు నమోదు చేయలేదు?. అందుకే, ఎన్నికల హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్ళించే ప్రయత్నం ఇదంతా.. అని పుత్తా శివశంకర్‌రెడ్డి ఆక్షేపించారు.

# డోకిపర్రు మహాక్షేత్రంలో కన్నుల పండువగా శ్రీ శ్రీనివాస కళ్యాణం

- వేడుకగా చక్రస్నానం



**డోకిపర్రు, (గుడ్లవల్లేరు):** డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం సోమవారం కన్నులపండువగా జరిగింది. మహాక్షేత్ర నవమ వార్షికోత్స వాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కళ్యాణాన్ని కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు నిర్వహించారు.

వారిరువురూ పీటల మీద కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణ తో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వేదపండితులు వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. ఆడపిల్లలు లేని వారు లక్ష్మి, పద్మావతి దేవిలను తమ కన్యకా రత్నాలుగా భావించి దివ్యశ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర మార్గానుసారంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించటం వల్ల కన్యాదానం చేసినంత పుణ్యం లభిస్తుందని వేద పండితులు వివరించారు.

# పసుపు జెండా సత్తా చాటిన వెంకటాపురం

- గ్రామం మొత్తానికి టిడిపి సభ్యత్వం
- రికార్డు సృష్టించిన మాజీమంత్రి పరిటాల సునీత



**అనంతపురం:** ఎన్ని కష్టాలు ఎదురైనా ఎత్తిన పసుపు జెండా దించకుండా నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమైంది పరిటాల కుటుంబం. అరాచక శక్తులకు ఎదురొడ్డి ప్రాణాలను ఫణంగా పెట్టిన దివంగత మాజీ మంత్రి పరిటాల రవి స్వగ్రామం వెంకటాపురం. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో సరికొత్త రికార్డు దిశగా ముందుకు దూసుకు వెళు న్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దివంగత పరిటాల రవి స్వగ్రామమైన వెంకటాపురం ఆయన సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సరికొత్త రికార్డు సృష్టించారు. వెంకటాపురం గ్రామంలో మొత్తం 581 ఓట్లకు గాను 13 మందిఅనారోగ్యం, ఇతర కారణాలతో చనిపోతారు. గ్రామంలో ప్రస్తుతం ఓటర్లుగా ఉన్న 568 మంది సునీతమ్మ నేతృత్వంలో టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రజలంతా టిడిపి సభ్యత్వం తీసుకోవడంపై పార్టీ అధిష్టానం అభినంద నలు తెలిపింది. వెంకటాపురం స్ఫూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా కేడర్ యావత్తు ఉత్సాహంగా సభ్యత్వ నమోదులో పాలుపంచు కోవాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది.

# ధనుర్మాసమంటే శూన్య మాసమా? శుభకార్యాలు చేయకూడదా?

కార్తీక మాసం, మాఘమాసం, శ్రావణ మాసాలకు మాత్రమే ఎక్కువ ప్రాధాన్యత ఉందని చాలా మంది భావిస్తారు. కానీ ధనుర్మాసం కూడా చాలా ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన నెల. ఈ నెలకు చాలా ప్రత్యేకత ఉంది. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించాక ఏర్పడే ధనుర్మాసం ఎంతో విశిష్టమైనది. ఈ కథనంలో ధనుర్మాసానికి ఎందుకంతటి విశిష్ట వచ్చింది? ఈ మాసంలో శుభకార్యాలు చేయవచ్చా? ఈ మాసానికి శూన్య మాసమని ఎందుకు పేరు వచ్చింది? తదితర వివరాలను తెలుసుకుందాం.

### ధనుర్మాసం అంటే?


డిసెంబర్ 15వ తేదీ ఆదివారం సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశిస్తాడు కాబట్టి డిసెంబర్ 16వ తేదీ నుంచి ధనుర్మాసం మొదలవుతుంది. ధనుర్మాసంలో ఉదయం, సాయంత్రం ఇల్లు శుభ్రం చేసి, దీపారాధన చేయడం వల్ల మహాలక్ష్మి కరుణా, కటాక్షాలు సిద్ధిస్తాయని శాస్త్రవచనం. తెలుగు రాష్ట్రాలలో ఈ మాసాన్ని పండుగ నెల అని అంటారు.

సంక్రాంతికి ఒక నెల ముందు నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. సూర్యుడు ధను రాశిలో ప్రవేశించడంతో ధనుర్మాసం మొదలవుతుంది. తిరిగి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ధనుర్మాసం ముగుస్తుంది. ధనుర్మాసం ప్రారంభాన్నే పల్లెటూర్లలో సంక్రాంతి నెల పట్టడము అంటారు. కురువృద్ధుడు భీష్ముడు అంపశయ్య మీద ఉండి ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చేవరకు ఆగి ఆ పుణ్యకాలం వచ్చాకే మరణించిన సంగతి అందరికీ తెలిసిందే.

### విష్ణు పూజ - బాలభోగం

ధనుర్మాసం విష్ణు పూజకు చాలా ప్రత్యేకమైనది. తిరుమలలో ధనుర్మాసం నెలరోజులు సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. విష్ణు ఆలయాలలో ఉదయం అర్చనలు చేసి నివేదనలు చేసి వాటిని పిల్లలకు పంచుతారు. ఇలా చేయడాన్ని బాలభోగం అంటారు. అలాగే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ ముహూర్తం లాంటిది. సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకు అంటే భోగి రోజు వరకు ధనుర్మాసం కొనసాగుతుంది. ఈ నెల రోజులు విష్ణు ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. ధనుర్మాసంలో స్నాన, దాన, హోమ, వ్రత పూజలు చేయడం చాలా మంచిది.

భక్త వత్సలుడైన ఆ శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతి పాత్రమైనది "ధనుర్మాసము". ఈ మాసములో ఆ స్వామిని ఉద్దేశించి చేసే చిన్నపాటి పూజాది క్రతువైనా అక్షయ, అమోఘ సత్ఫలితాలను ప్రసాదిస్తుంది. ఈ మాస దివ్య ప్రభావము వల్లే గోదాదేవి సాక్షాత్ ఆ శ్రీ రంగనాయకుని పరిణయ మాడిందనే విషయం మనకు పురాణాల ద్వారా



తెలుస్తుంది. సాక్షాత్ భూదేవి, అవతార మూర్తి అయిన అండాళ్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. 'తిరు' అంటే మంగళ కరమైన అని , 'పావై' అంటే మేలుకొలుపు అనే అర్థం వస్తుంది.

### ధనుర్మాసానికి ఎందుకంత విశిష్టత?

దేవాలయాల్లో జరిగే ఆగమ శాస్త్ర కైంకర్యాలలో స్థానిక ఆచార వ్యవహారాలు, ఇతర సంప్రదాయాలు కలిసిన అంశాలలో ధనుర్మాసం ఒకటి. నిజానికి ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం మొదలైనవి ద్రావిడ దేశ సంప్రదాయమని పెద్దలు తెలియజేశారు. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్థనకు అనువైన మాసమని అర్థం. ధనుర్మాసం తెలుగు సంస్కృతిలో ఒక భాగం. దేవాలయాల్లో ఆండాళమ్మ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం, పొంగల్ ప్రసాదాలు మొదలైనవి ధనుర్మాసంలోనే నిర్వహిస్తారు.

### దారిద్ర్యాన్ని దూరం చేసే లక్ష్మీ పూజ

ధనుర్మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో దరిద్రం దూరమవుతుందని విశ్వాసం. ఈ ధనుర్మాసంలో ఉభయ సంధ్యల్లో ఇల్లు శుభ్రం చేసి దీపారాధన చేయటం వల్ల మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దరిద్రం దూరం అవుతుంది. ఈ మాసంలో ప్రతి రోజు బ్రాహ్మముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తథ్యమని శాస్త్ర ప్రచనం.

### ముగ్గులు - గొబ్బెమ్మలు

ధనుర్మాసంలో ప్రతి ఇంటి ముందు వేకువఝామున ఇంటి ముందు అందమైన ముగ్గులు వేసి ముగ్గు మధ్యలో గొబ్బెమ్మలు, గుమ్మడి పూలు ఉంచి వాటిని బియ్యం పిండి, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి పూజిస్తారు. లక్ష్మీ రూపంలో ఉన్న గొబ్బెమ్మలను పూజించడం వల్ల మంచి జరుగుతుంది. ఆగమ శాస్త్రం ప్రకారం, ధనుర్మాసంలో నెలరోజుల పాటు వైష్ణవ ఆలయాలతో పాటు తిరుమలలో సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం, గోదాదేవి కళ్యాణం వంటి ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు. శ్రీహరి దేవాలయాల్లో అర్చనలు చేసి నివేదనలు చేసి వాటిని పిల్లలకు పంచుతారు. ఇలా చేయడాన్ని బాలభోగం అంటారు.

### ధనుర్మాస వ్రతం - మార్గళి

ధనుర్మాస వ్రతం గురించి మొదట బ్రహ్మదేవుడు నారద మహర్షికి వివరించినట్లు పురాణ కథనం. ధనుర్మాస వ్రతం గురించి బ్రహ్మాండ, ఆదిత్య పురాణాల్లో, భాగవతంలో, నారాయణ సంహితలో కనిపిస్తాయి. ఈ ధనుర్మాసంలోనే గోదాదేవి మార్గళి వ్రతం పేరుతో విష్ణువును ధనుర్మాసమంతా పూజించింది.

### కల్యాణ ప్రాప్తి

ధనుర్మాసంలో వివాహం కావాల్సిన అమ్మాయిలు ప్రతిరోజు సూర్యోదయానికి ముందే స్నానాలు చేసి పంచామృతాలతో మహావిష్ణువును అభిషేకించి, తర్వాత తులసీ దళాలు, పూలతో అష్టోత్తర సహస్రనామాలతో స్వామిని పూజించి నైవేద్యం సమర్పించాలి. నెలరోజులూ చేయలేని వాళ్ళు 15 రోజులు, 8 రోజులు లేదా ఒక్క రోజైనా చేయవచ్చు. ఇలా చేయడం వలన వారికి కోరుకున్న వ్యక్తితో అతి త్వరలో వివాహం జరుగుతుందని ప్రతీతి.

### గోదాదేవి- కళ్యాణం

నిజానికి ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం మొదలైనవి ద్రావిడ దేశ సంప్రదాయమని పెద్దలు తెలియజేశారు. ధనుర్మాసం కాలంలో తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాతానికి బదులుగా తిరుప్పావై పఠనం చేస్తారు. సహస్రనామార్చనలో తులసికి బదులు బిల్వపత్రాలతో పూజిస్తారు. విష్ణుచిత్తుడి కుమార్తె గోదాదేవి మానవ మాత్రులని కాక శ్రీరంగనాథుడినే వివాహం చేసుకుంటానని దీక్ష బూనుతుంది. ఆమె ధనుర్మాసంలో వేకువనే లేచి నిత్యం విష్ణువుని పూజిస్తూ తన అనుభూతిని, భావాలన్ని ఒక పద్యం అనగా పాశురం రూపంలో రచించేది. అలా 30 పాశురాలను ఆ మాసంలో రచించి వాటిని విష్ణువుకు అంకితం చేసింది. ఆమె భక్తికి మెచ్చి విష్ణువు ప్రత్యక్షమై ఆమెను శ్రీరంగం రమ్మని అంటాడు. ఆమె ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పడంతో ఆయన గోదాదేవిని తీసుకొని శ్రీరంగం చేరుకుంటాడు. రంగనాథస్వామితో వివాహం జరిగినంతనే గోదాదేవి ఆయన పాదాల చెంత మోకరిల్లి స్వామిలో అంతర్లీనమైపోతుంది.

### ధనుర్మాసంలో శుభకార్యాలు ఎందుకు చేయరు?

ఏడాది పొడవునా నిత్య దైనందిన కార్యక్రమాలతో ఉంటూ భగవంతుని కోసం సమయం కేటాయించలేని వారి కోసమే ఈ ధనుర్మాసం. అందుకే ఈ నెలలో ఎలాంటి శుభకార్యాలు చేయరు. శుభకార్యాలు ఉండవు కాబట్టి ఈ మాసాన్ని శూన్యమాసం అంటారు. ఎందుకంటే రవి ధనస్సు రాశిలోకి ప్రవేశించి మకరంలోకి వెళ్ళే సమయమే ధనుర్మాసం. ధనుస్సు, మీనంలో రవి ఉన్నప్పుడు, సూర్యుని రాశి అయిన బృహస్పతిలో ఉన్నప్పుడు ఏ శుభకార్యాన్ని నిర్వహించకూడదు. కేవలం పండుగ వాతావరణంతో అంతా సంతోషంగా, ప్రశాంతంగా ఉండగలుగుతారు. ఈ మాసంలో ఎక్కువగా సూర్య నమస్కారాలు చేస్తారు. ఇంకా విష్ణుమూర్తిని నిత్యం వేకువనే పూజించడం శుభం.ఇంతటి విశిష్టమైన ధనుర్మాసాన్ని విష్ణు పూజకు వినియోగించి సద్వినియోగం చేసుకుందాం.!

- ఆనంద్ అర్వపల్లి

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, డిసెంబర్ 2024

# గోశాల కూల్చివేతపై డీజీపీ స్పందించాలి

- **దాడులకు పాల్పడినవారికి యాదగిరి గుట్ట రూరల్ సీఐ,ఆలేరు ఎస్ ఐ వత్తాసు**
- **రామరాజ్యం వ్యవస్థాపకులు వీర రాఘవరెడ్డి**

**భువనగిరి:** ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలను కూల్చివేసిన ఘటనపై వెంటనే డీజీపీ స్పందించాలని రామరాజ్యం వ్యవస్థాపకులు త్యాగరాజు బంటు వీర రాఘవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరి పట్టణంలోని రహదారి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోశాల కూల్చివేత ఘటనపై యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, ఆలేరు ఎస్సై రజినీకర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవరిస్తున్నారని ఆరోపించారు.

దోషులను శిక్షించవలసిన పోలీసులు బాధితులను ప్రివెంట్ అరెస్టులు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలకు ప్రజలే ప్రభువులని ఆ విషయం పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు.

పోలీసుల తీరు మార్చుకోకపోతే సీఆర్పీసీ సెక్షన్ 43, నూతన చట్టం బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ 40ని తామే ప్రయోగిస్తామని హెచ్చరించారు.

దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమే రామరాజ్యం ఏర్పడిందని, రామరాజ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక సేనాలను నియామకం చేస్తున్నామన్నారు.

గోశాల దాడికి పాల్పడిన గుండాలకు సపోర్టు చేస్తున్న పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోశాల ధ్వంసం విషయంలో "గోర ", అగోరాలు, నాగ సాదవులు, హిందూసంఘాలు స్పందించాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్ 48 ప్రకారం గోసంరక్షణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందని గుర్తు చేశారు. దాడి చేశారని ఫిర్యాదు చేసిన వారినే పోలీసులు నిర్బంధిస్తున్నారని. పిల్లే కదా అనీ బంధిస్తే అది పంజా విసురుతుందని గుర్తు చేశారు.

యాదగిరి గుట్ట రూరల్ సీఐ,ఆలేరు ఎస్ ఐ,దాడులకు పాల్పడినవారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఆవులకు నిలువ నీడ లేక ఎండకు ఎండుతూ, చలికి వణుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రామరాజ్యం సేనలతో తిరిగి గోశాలను ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గోశాల ఏర్పాట్లు ఎవ్వరు ఆపలేరు అన్నారు.

ఈ సమావేశంలో రామరాజ్యం ఇందూరు బాధ్యులు సాయి నాథ్,నాయకులు జంపాల దశరథ, దయ్యాల సంపత్, పెరపు ఆనంద్,పాశికంటి సంపత్, కుండే గణేష్, లక్కాకుల రమేష్, పల్లె సత్యనారాయణ, కడగచ్ శ్రీనివాస్, రాయపురం భాస్కర్, లక్కాకుల శ్రీరామ్, చెక్క శేఖర్, ఉన్నారు.



## నూతన రాజ్య సభ సభ్యులతో కలిసి
# ఛైర్మన్‌ను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్

**ఢిల్లీ,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్య సభకు నూతనంగా ఎన్నికైన సానా సతీష్ బాబు, బీద మస్తాన్, ఆర్. కృష్ణయ్య ల ప్రమాణా స్వీకార కార్యక్రమానికి రాజ్యసభలో ఎంపి కేశినేని శివనాథ్ ఎన్డీయే ఎంపిలతో కలిసి వీక్షించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు రాజసభ్య సభ్యులతో రాజ్యసభ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ జగదీప్ దన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాలను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాజ్య సభ ఎంపీలు సానా సతీష్ బాబు, బీద మస్తాన్, ఆర్. కృష్ణయ్యలకు కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిలు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, సీఎం రమేష్, దగ్గుబాటి పురందేశ్వరి, హరీష్ మాథుర్, దగ్గుమళ్ల ప్రసాదరావు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.

## ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్
# హైదరాబాద్ చాప్టర్ కొత్త బోర్డు ఎన్నిక

**హైదరాబాద్,మహానాడు:**
ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ (ఐ ఎస్ఏసిఏ) హైదరాబాద్ చాప్టర్ తన వార్షిక సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించి కొత్త బోర్డును ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా జీ సిఎస్ శర్మ ఉపాధ్యక్షుడిగా జీ, వీ వంశీకృష్ణ , కోశాధికారిగా సి వెంకట్రామ్, కార్యదర్శిగా రాజ్ పవార్, మెంబర్‌షిప్ డైరెక్టర్‌గా రజనీష్ దాసరి, ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా సతీష్ బొట్ట, ప్రభుత్వ రిలేషన్స్ డైరెక్టర్ గా పవన్ కుమార్ మారెళ్ల , షీలీడ్స్‌టెక్ డైరెక్టర్‌గా అర్ధ వర లక్ష్మి, అకడమిక్స్ డైరెక్టర్‌గా డా.సౌజన్య పొన్నలూరు ఎన్నికయ్యారు.



ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ (ఐ ఎస్ ఏ సి ఏ) హైదరాబాద్ చాప్టర్ 1,200 మంది సభ్యులతో కూడిన లాభాపేక్ష లేని సంస్థ. ఇది విలువను పెంచడంలో, సాంకేతిక ప్రమాదాలను నిర్వహించడంలో ఐటీ, వ్యాపార నాయకులకు మద్దతు ఇస్తుంది. గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ బాడీతో అనుబంధించబడి, ఇది భద్రత, ప్రమాదం, పాలనలో నిపుణుల కోసం వాదిస్తుంది.

# సజ్జల భార్గవరెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట



- **రెండు వారాల పాటు అరెస్ట్ చేయవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు**

**విజయవాడ,మహానాడు:** వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. భార్గవరెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టం చేసింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఏపీ హైకోర్టును భార్గవ్ రెడ్డి ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను హైకోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. రెండు వారాల పాటు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్, టీడీపీ, జనసేన నేతలపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో ఆయనపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- **రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి**
- **చిన్నారెడ్డితో భేటీ అయిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు**

**హైదరాబాద్,మహానాడు:**
రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న 19,300 మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో చిన్నారెడ్డితో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు భేటీ అయ్యారు. సమస్యల పరిష్కారం కోసం గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న తమకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు చిన్నారెడ్డిని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగుల రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని,



ప్రతి ఉద్యోగికి బీమా సౌకర్యం కల్పించాలని పదవీ విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని వారు చిన్నారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ భేటీలో మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, సహా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశపూర్వకంగానే బియ్యపు మధుపై వేధింపులు

- **ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ఓర్వలేకే తప్పుడు కేసు**
- **వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి**



**తిరుపతి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం యథేచ్ఛగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తోందని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. తిరుపతిలో మీడియా ప్రశ్నలకు బదులిచ్చిన ఆయన, ఆ దిశలోనే తమ పార్టీ నేత, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఆక్షేపించారు.

నియోజకవర్గంలో చాలా యాక్టివ్‌గా పని చేస్తూ, ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కారణంగానే, ఉద్దేశపూర్వకంగానే అధికారులను దుర్భాషలాడారని ఆరోపిస్తూ, ఆయనపై తప్పుడు కేసు బనాయించారని దుయ్యబట్టారు. శ్రీకాళహస్తిలో రివర్ బే వ్యూ రిసార్ట్ నిర్మాణంలో ఎలాంటి అతిక్రమణలు జరగకపోయినా, అధికారులు అక్రమంగా కూల్చివేతకు సిద్ధం కావడంతో, మాజీ ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి అడ్డుకున్నారని, అధికారుల తీరును ప్రశ్నించారని.. దీంతో తప్పుడు కేసు నమోదు చేశారని భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. శ్రీకాళహస్తిలో నది కరకట్టను గతంలో ఎవరూ పట్టించుకోలేదని, కానీ గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి, ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యం కోసం, కరకట్ట ఆధునికీకకరణ చేపట్టారని వెల్లడించారు.

రాష్ట్రంలో తమ పార్టీ వారిపై వేధింపుల పర్వం, ఒక్క శ్రీకాళహస్తికే పరిమితం కాలేదన్న వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తమను ప్రశ్నిస్తున్న వారందరి పట్లా కూటమి ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తోందని గుర్తు చేశారు. విపక్ష పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారన్న, ఆయన ప్రజాస్వామ్యంలో ఇది సరైన విధానం కాదని స్పష్టం చేశారు.

# జనతా గ్యారేజ్‌గా మారిన తెలంగాణ భవన్

- **బీజేపీ పాలన పబ్లిక్ సెక్టార్ సంస్థలను ఆదాని వైపు నడిపింది**
- **తెలంగాణ భవన్ వేదికగా బీడీఎల్ నాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**హైదరాబాద్:** రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమైన పబ్లిక్ సెక్టార్ కంపెనీల పునరుద్ధరణలో కేసీఆర్ పాత్రను ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మరియు కేంద్రంలోని బీజేపీ పాలనలో పబ్లిక్ సెక్టార్ సంస్థలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులపై విమర్శలు.

"ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కానీ ఓటమిలో కుంగిపోకూడదు, గెలుపులో పొంగిపోకూడదు అని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మేధావులు, నిపుణులతో కలిసి మన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ప్రణాళికలు రూపొందించింది. సింగరేణి వంటి సంస్థకు ఎన్నడూ లేని స్థాయిలో లాభాలు అందించిన ఘనత కేసీఆర్ దే. కేంద్రంలోని బీజేపీ పాలన పబ్లిక్ సెక్టార్ సంస్థలను ఆదాని వైపు నడిపింది. ఇది బాధాకరం. బయ్యారంలో ఫ్యాక్టరీ పెట్టమంటే దానికి అవసరం అయిన గనిని మొత్తం ఆదానికి రాసిచ్చారు.

రైతు కుటుంబాలను ఆర్థిక భద్రత కల్పించే ఐదు లక్షల బీమా పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. ఇది దేశంలోనే అత్యుత్తమ పథకంగా నిలిచింది. ఈ బీమాను ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి ద్వారా నిర్వహించి, ప్రభుత్వ రంగ సంస్థను బలపరిచిన ఘనత కూడా కేసీఆర్దే" అని కేటీఆర్ చెప్పారు.

ఎల్ఐసి కంపెనీకి ఇచ్చి ప్రభుత్వ కంపెనీని కాపాడడం ఆనాడు జరిగింది. ఈనాడు ఎల్ఐసి కి అతిపెద్ద కస్టమర్ తెలంగాణ ప్రభుత్వం. కేటీఆర్ కాంగ్రెస్ పాలనలో నెలకొన్న గడ్డు పరిస్థితులను ఎత్తిచూపారు.

"కేవలం ఒకే సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంది. ప్రజలు కాంగ్రెస్ పాలనలో నిరాశకు గురవుతున్నారు. తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. రైతులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఉద్యోగులు, లగచర్ల భూముల రైతులు తమ హక్కుల కోసం పోరాడుతుంటే, వారిపై అణచివేత చర్యలు తీసుకోవడం దారుణమైంది" అని కేటీఆర్ విమర్శించారు.

సామాన్య ప్రజల హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తెలంగాణ భవన్‌ను ప్రజాసమస్యల పరిష్కార కేంద్రంగా జనతా గ్యారేజ్ గా మారింది ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై తెలంగాణ భవన్ కు వస్తున్నారు. జనవరి మొదటి వారంలో కార్మికుల కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించి, బీఆర్ఎస్ పార్టీ విజయానికి సహకరించే విధంగా కార్యాచరణ రూపొందించి ఒక క్యాలెండర్ ఓపెన్ చేయాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మంత్రులు జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, వాణి దేవి, నవీన్ కుమార్ రెడ్డి, శంబీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ కి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎన్‌డిఎ నేతలు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా గారిని,రాజ్యసభ ఛైర్మన్ ధనఖడ్ జీని కలసి నా దృశ్యం**



# భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

- **లగచర్ల రైతులు చేసిన తప్పేమిటి ?**
- **టూరిజం మీద కాదు లగచర్ల లో జరిగిన టెర్రర్ మీద చర్చ జరగాలి**
- **సీఎం ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రంలో ఏమీ లేదు.**
- **తెలంగాణ అసెంబ్లీ పాయింట్‌లో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కె .సంజయ్**



**హైదరాబాద్,మహానాడు:** బీఏసీలో చర్చించకుండానే అసెంబ్లీ ఎజెండా ఖరారు చేయడం దారుణం. టూరిజం మీద కాదు ఇపుడు చర్చించాల్సింది. లగచర్ల లో రైతులను అక్రమం గా అరెస్టు చేయడం పై చర్చించాలి. లగచర్ల రైతులు చేసిన తప్పేమిటి ? నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు రైతులు ఏం చేశారు? గుండె పోటు వచ్చిన హీరా నాయక్ కు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకు వస్తారా? యావత్ తెలంగాణ రైతులను అనుమానించారు. టూరిజం మీద చర్చ కాదు లగచర్ల లో జరిగిన టెర్రర్ మీద చర్చ జరగాలి.

అదానీ అల్లుడు అన్నదమ్ముల కోసం రేవంత్ భూ సేకరణ చేస్తున్నారు. లగచర్ల పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చాము. ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరగాల్సిందే. సీఎం ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రం లో ఏమీ లేదు. వెంటనే ఎన్నికలు రావాలనీ ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికలు వస్తే రేవంత్ పీడ వదలిపోతుందని రైతులు అనుకుంటున్నారు.

75 లక్షల మంది రైతులు రేవంత్ పై ఆగ్రహం తో ఉన్నారు. అప్పులపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు. rbi హ్యాండ్ బుక్‌లో పేర్కొన్న దాని ప్రకారం మన అప్పు 3 లక్షల 17 వేల కోట్లే. అప్పు ఏడు లక్షల కోట్ల రూపాయలంటూ అసెంబ్లీ ని తప్పుదోవ పట్టించిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిస్తాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, డిసెంబర్ 2024

## ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

◆ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం, మహానాడు:** రెవెన్యూ శాఖాపరంగా బాధ్యతలు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) సూచించారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో 'మీ భూమి మీ హక్కు' పేరిట నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీ భూమి-మీ హక్కు పేరుతో శ్రీకారం చుట్టిందని, భూ అక్రమణలు, సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు, భూరికార్డుల్లో మార్పుచేర్పుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్న 45 రోజుల్లో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన అర్బన్ తహసీల్దార్ కార్యాలయం పాత భవనంపై వినతి పత్రం అందచేస్తే నూతన భవనం నిర్మాణానికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.



టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన గోపీ మూర్తి, పీడీఎఫ్ నేత కేఎస్ లక్ష్మణరావు తదితరులు మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపీ మూర్తిని లోకేష్ అభినందించారు. పాఠశాల విద్యా వ్యవస్థలో తెస్తున్న సంస్కరణల గురించి ఈ సందర్భంగా వివరించారు.



మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రథమ స్నాతకోత్సవానికి నేడు భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేస్తున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి.. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాదభనందకర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి పరిశీలించారు.




ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.4,01,116 చెక్కును ఏపీ టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ నిర్వాహకుడు డి.శ్రీనివాసరావు అందజేశారు.

## 'నారపుశెట్టి'వి విలువైన రాజకీయాలు

◆ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** మాజీ ఎమ్మెల్యే దివంగత నారపుశెట్టి శ్రీరాములు 28వ వర్థంతి సందర్భంగా దర్శి పట్టణం, గడియార స్తంభం వద్ద గల నందమూరి తారక రామారావు, నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్



గొట్టిపాటి లక్ష్మి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేసి ప్రజల కోసం చివరికి వరకు పనిచేసిన శ్రీరాములు లాంటివారు మాలాంటి వారికి ఎంతో ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, నియోజకవర్గంలోని టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### ఏకపక్షంగా సాగిన 'నీటి' ఎన్నికలు

దర్శి నియోజకవర్గంలోని సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షంగా సాగాయి. అన్నింటిని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు దక్కించుకున్నారు.

అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులతోపాటు సభ్యులుగా కూడా టీడీపీ వారే ఎన్నికయ్యారు. విజేతలు సోమవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుని, టీడీపీ యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ని సత్కారించారు. ఈ సందర్భంగా వారు విజేతలను అభినందించారు.

## ఒకే జిల్లా-ఒక ఉత్పత్తి' కింద ఉత్పత్తుల శ్రేణిని విస్తరించాలి

◆ ఎంఎస్ఎంఈ శాఖ, సెర్ప్ మంత్రి శ్రీనివాస్

**పెనుగొండ, మహానాడు:** ఒకే జిల్లా-ఒక ఉత్పత్తి' కార్యక్రమం కింద ఉత్పత్తుల శ్రేణిని విస్తరించాలని, రాష్ట్రంలోని సమృద్ధిగా ఉన్న వ్యవసాయ, అనుబంధ ముడిసరుకు వనరులను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఎంఎస్ఎం ఈ శాఖ, సెర్ప్ శాఖ మంత్రి కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ, సెర్ప్ అంశాలపై సంబంధాలు అధికారులతో, పారిశ్రామికవేత్తలతో, భిన్న అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మడకశిర శాసన సభ్యుడు ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ఏపీ ఐసీసీ పుట్టపర్తి జోన్ జిల్లా అధికారి సోనీ సహాని, అనంతపురం జిల్లా జీఎం శ్రీధర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంఎస్ ఎం ఈ మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి కల్పనలో రాష్ట్రంలోని సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలు మంచి ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు.

పెట్టుబడి ట్రాకర్, సింగిల్ డెస్క్, పీఎంఈజీపీ, ఏపీ ఎగుమతుల పోర్టల్‌లతో సహా పరిశ్రమల కోసం వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రణాళిక అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకొని పనిచేయ గలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి




జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు.

అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూచంద్రబాబు అంటేనే బ్రాండ్ అని.. జగన్ పాలన అంతా అప్పులమయమేనని అన్నారు. ప్రస్తుతం విజన్ - 2047 ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పరిశ్రమలు తెప్పించడానికి ముఖ్యమంత్రి కృత నిశ్చయముతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ ప్రజా దర్బార్‌కి విశేష ఆదరణ

◆ అర్జీలు స్వీకరించిన చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథ్

**విశాఖ, మహానాడు:** వీఎంఆర్డీఏ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎంవీ ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో ప్రారంభించిన ప్రజా దర్బార్ కి విశేష ఆదరణ లభించింది. గత వారంలో కంటే భారీగా బాధితుల సంఖ్య పెరిగింది. పెద్ద సంఖ్యలో వీఎంఆర్డీఏ కార్యాలయానికి తరలి వచ్చారు. సెల్లార్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి ఎక్కువగా ఉండటం, బారులు తీరారు. ఈ సమాచారం అందుకున్న చైర్మన్, కమిషనర్ విశ్వనాథన్ లు మూడో అంతస్తు నుంచి కిందకి వచ్చి స్వయంగా బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలానే రహదారి విస్తరణ కి సంబంధించి బాధితులతో స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

అనంతరం అధికారులతో వారి సమస్యలను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. మొత్తం 15 అర్జీలు రాగా, వాటిలో పరిపాలన -6, ప్లానింగ్ - 5, భూ సేకరణ-1,రెవెన్యూ -2 మిగిలినవి



ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి. అలానే రహదారుల విస్తరణకి సంబంధించిన అభ్యంతరాలు సుమారు 200 వరకూ వచ్చాయి.

ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ విభాగ అధిపతులు శిల్ప, వేణుగోపాల్, పరిపాలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆస్తి కోసం హత్యలు!

- కుటుంబ సభ్యురాలి కిరాతకం

**నకరికల్లు, మహానాడు:** పల్నాడు నకరికల్లులో తండ్రి మరణం తర్వాత వచ్చే డబ్బు కోసం ఓ మహిళ సొంత అన్నదమ్ములనే చంపిన ఘటన పల్నాడు నకరికల్లులో జరిగింది. ప్రభుత్వ టీచర్ పౌలిరాజు ఇటీవల మరణించాడు. ప్రభుత్వం నుంచి వచ్చే రూ. 40 లక్షల కోసం కుమారులు గోపీకృష్ణ(కానిస్టేబుల్), రామకృష్ణ(టీచర్), కూతురు కృష్ణవేణి మధ్య గొడవలు జరిగాయి. దీంతో గతనెల 26న తమ్ముడిని, ఈనెల 10న అన్నను చంపిన కృష్ణవేణి వారి మృతదేహాలను కెనాల్లో పడేసింది. నిందితురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు.



సత్తెనపల్లిలోని ఈ నెల 22వతేదీన జరుగు మెగా జాబ్ మేళా బ్రోచర్‌ని ఆవిష్కరించిన శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ, తదితరులు



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

## క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** సత్తెనపల్లి రూరల్ మండలం దూళిపాళ్ళ లయోలా ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్లో ఎస్‌జిఎఫ్ అండర్ 19 బాలబాలికల రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు.

క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ను రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచడం క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. క్రీడల్లో రాణించే క్రీడాకారులకు రాత పరీక్షల్లోనూ రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని బేస్ బాల్ క్రీడాకారులందరూ



సానుకూల దృక్పథంతో పోటీల్లో రాణించారన్నారు. తాను స్పోర్ట్స్ మెన్ అని క్రీడాకారుల ఇబ్బందులు తెలుసని కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. సత్తెనపల్లిలో విజయవంతంగా రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడంపై ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులను సత్కరించారు.




లగచర్ల కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడంతో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కొడంగ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, దేవరకద్ర, నారాయణపేట మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వరరెడ్డి, రాజేందర్ రెడ్డి




తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సు యజమానుల సంక్షేమ సంఘం తరుపున గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో జవీ రిలీఫ్ ఫండ్‌కు 52,02,000/- రూపాయల చెక్కును విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు అబ్బ. మధుకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకాంతం. మహిపాల్ రెడ్డి మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ బాల వర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉప అధ్యక్షులు స్రామ. ప్రదీప్ రెడ్డిలు పాల్గొన్నారు



ఆమడగూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక అధికారులతో కలిసి "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి





జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్బంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

## యూపీఐలో డబ్బులు పంపిస్తే ఛార్జీలుండవ్!

◆ కేంద్రం స్పష్టీకరణ




**న్యూఢిల్లీ:** యూపీఐ ట్రాన్సాక్షన్లపై ఛార్జీలు విధిస్తారనే ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. రూ. 2,000కు పైగా ట్రాన్సాక్షన్ చేస్తే 1.1% ఛార్జీలు కట్టాల్సి ఉంటుందని పలు టీవీ ఛానళ్లు, సైట్లు ప్రచారం చేస్తున్నాయని, ఇది పూర్తిగా అవాస్తవమని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్లపై ఎలాంటి ఛార్జీలు లేవని తెలిపింది. డిజిటల్ వ్యాలెట్లైన ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్స్ట్రుమెంట్ల (పీపీఐ)పైనే ఛార్జీలు ఉంటాయని పేర్కొంది.


జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 17, డిసెంబర్ 2024



## UI రెగ్యులర్ ఫిలిం కాదు.. షాకింగ్‌గా ఉంటుంది: ఉపేంద్ర

సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్- ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావగంజా' UI ది మూవీ'తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ & వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20 న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన, నిర్మాత ఎస్ కే ఎన్ అతిధులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. సూపర్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ.. ముందుగా తెలుగు ఇండస్ట్రీకి కృతజ్ఞతలు. ఇండియానే కాదు.. వరల్డ్ నే షేక్ చేస్తుంది టాలీవుడ్. 1000 కోట్లు, 2000 కోట్లు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ కొడుతున్నారు. అయినప్పటికీ ఒక చిన్న టాలెంట్ ని చూసి కూడా గొప్పగా ఆదరిస్తున్నారు. దానికి నేనే నిదర్శనం. మీ ప్రేమను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. బుచ్చిబాబు ఉప్పెన సినిమా చూసి షాక్ అయ్యాను. ఆయన ఫస్ట్ సినిమాల అనిపించలేదు. రామ్ చరణ్ తో నెక్స్ట్ ఫిల్మ్ చేస్తున్నారు. ఐ విష్ హిం ఆల్ ద వెరీ బెస్ట్. బేబీ సినిమా నాకు చాలా నచ్చింది. అలాంటి ఆలోచన దర్శక నిర్మాతలకు ఎలా వచ్చిందో అని ఆశ్చర్యపోయాను. తెలుగు ఆడియన్స్‌కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను 20 ఏళ్ల క్రితం చేసిన సినిమాల్ని ఇంకా గుర్తుపెట్టుకుని నన్ను ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. మీ అందరి ప్రేమ, ప్రోత్సాహం చూస్తుంటే ఇంకా అద్భుతమైన సినిమాలు తీయాలని తపన కలుగుతుంది.

ఈ గొప్పతనం అంతా ప్రేక్షకులదే. నిర్మాత కె.పి శ్రీకాంత్‌కి ఈ సినిమా ఐడియా చెప్పాను. ఆయన లహరి లాంటి గొప్ప సంస్థని తీసుకొచ్చారు. ఇలా అందరూ కలిసి ఈ సినిమాని ఒక అద్భుతంగా మార్చారు. ఇది రెగ్యులర్ ఫిల్మ్ లాగా ఉండదు. ఒక కొత్త సినిమాని ఎక్స్‌పీరియన్స్ చేస్తారు. ఇది ఒక ఇమేజినరీ వరల్డ్ లా ఉంటుంది. అందరికీ థాంక్ యూ' అన్నారు.



## "సంబరాల ఏటిగట్టు"లో సాయి దుర్గతేజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ "సంబరాల ఏటిగట్టు"లో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి దుర్గతేజ్ మేకోవర్ అయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్య పరుస్తోంది. రీసెంట్‌గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన "సంబరాల ఏటిగట్టు" సినిమా కార్నేజ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ వీడియోలో వారియర్ లాంటి ఫిజిక్ తో సాయిదుర్గ తేజ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. స్ట్రిక్ట్ డైట్, ఎక్సర్ సైజ్‌తో ఈ సినిమా క్యారెక్టర్ కు తగినట్లు మారి పోయారు సాయిదుర్గ తేజ్. ఈ ఇంటెన్స్ యాక్షన్ సినిమాకు, తన క్యారెక్టర్‌కు వందశాతం న్యాయం చేసేందుకు సుప్రీమ్ హీరో పెడుతున్న ఎఫర్ట్స్ ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. సంబరాల ఏటిగట్టు కార్నేజ్ చూస్తే ఈ సినిమాతో సాయి దుర్గతేజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారో తెలుస్తోంది.



## ఫిబ్రవరి 14న 'లైలా'

బోల్డ్, యూనిక్ సబ్జెక్ట్స్ ఎంచుకునే మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ మూవీ 'లైలా'లో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్ లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన 'లైలా' రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మేకర్స్ గతంలో లైలా ఐ లుక్ ని రిలీజ్ చేయగా విశ్వక్‌సేన్ క్యారెక్టర్ అందరినీ మెస్మరైజ్ చేసింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున లైలా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రొమాంటిక్ జానర్ లో వస్తున్న సినిమాకి లవ్ సీజన్ రిలీజ్ కి పర్‌ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ స్టైలిష్ అవతార్, స్పోర్టింగ్ ట్రెండీ ఎటైర్, సన్ గ్లాసెస్‌తో కనిపించారు. చొక్కాతో తన ముఖాన్ని దాచుకున్నట్లు ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు. 2025 న్యూ ఇయర్ రోజున లైలా ఫస్ట్ రోజ్‌ని రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ఓవర్ అయ్యారు.

## "ఫియర్"కు మీడియా, ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన సంతోషాన్నిస్తుంది

హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటించిన సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొం దించారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా రిలీజైన అన్ని సెంటర్స్ లో సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతోంది.

ఈ నేపథ్యంలో "ఫియర్" సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. హరిత గోగినేని మాట్లాడుతూ - "ఫియర్" సినిమాకు ప్రేక్షకుల నుంచి మీడియా నుంచి వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఈ సినిమా గురించి ఇప్పటిదాకా చెప్పని కొన్ని విషయాలు రివీల్ చేయాలనుకుంటున్నా. మా సినిమాను 16 రోజుల్లో కంప్లీట్ చేశాం. ఆ తర్వాత ఇంటర్నేషనల్ అవార్డ్స్ కు అప్లై చేశాం. 39 ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్ లో 70కి పైగా అవార్డ్స్ వచ్చాయి. సినిమా స్టార్ట్ చేసిన 7 నెలల్లో ఫస్ట్ కాపీ రెడీ చేశాం. ఇవన్నీ "ఫియర్" సినిమా విషయంలో మేము సాధించిన విజయాలుగానే భావిస్తాం. ఒక చిన్న చిత్రాన్ని ఇంత తక్కువ టైమ్ లో మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో అన్ని హంగులతో రూపొందించి రిలీజ్ చేయడం మామూలు విషయం కాదు. అందుకు మా టెక్నీషియన్స్, ఆర్టిస్టులు ఎంతో కోపరేట్ చేశారు. అలాగే ఇంటర్నేషనల్ జ్యూరీ ఉండే అవార్డ్స్ లో 70కి పైగా అవార్డ్స్ గెల్చుకోవడం మామూలు విషయం కాదు. ఒక సెలబ్రిటీ ఎవరైనా ఒక అవార్డ్ గెల్చుకుంటే ఎంతో ప్రచారం దక్కుతుంది. మంచి సౌండింగ్ ఉన్న



థియేటర్ లో చూస్తే "ఫియర్" సినిమా ప్రతి సీన్ ఎంజాయ్ చేస్తారు. ఇది ఫ్యామిలీ ఆడియెన్స్ తో కలిసి చూడగలిగే సినిమా అన్నారు.

## కన్నప్పలో మోహన్‌లాల్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ చేపట్టిన ప్రమోషన్ కార్యక్రమాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్లు భాగమవుతున్నారు. ఇటీవలి కాలంలో చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేసిన యూనిట్.. తాజాగా మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్ లాల్, కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ రిలీజ్ చేశారు. గంభీరమైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్ లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్ గా మారింది. విష్ణు మంచు



టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## 'హరికథ'కు అద్భుతమైన స్పందన

వెర్సటైల్ యాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, దివి, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో 'హరికథ' వెబ్ సిరీస్ గత వారం విడుదలైన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై 'టీజీ విశ్వ ప్రసాద్' నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌కు 'మ్యాగీ' దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ డిసెంబర్ 13న డిస్నీ హాట్‌స్టార్‌లో విడుదలై ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. హరికథ సిరీస్‌లోని స్క్రీన్ ప్లే, గ్రిప్పింగ్ కథనం, మాటలు, విజువల్స్ ఇలా క్రాఫ్ట్స్ గురించి ఆడియెన్స్ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు.

ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు, ఈ సిరీస్ ఓటిటిలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకుల అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంత అద్భుతమైన విజయం సాధించిన క్రమంలో నిర్మాత 'టీజీ విశ్వ ప్రసాద్' ఆదివారం రాత్రి 'హరికథ' టీంతో కలిసి గ్రాండ్ సక్సెస్ పార్టీని నిర్వహించారు.